Reg. No. 1118. విపత్రిక అణ్ణార.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

VOL. 30. ANDHRA PATRIKA, MADRAS. FRIDAY, 4-2-1944 No. 257

యుద్ధానంతర సమస్యల పరిష్కారానికి సోవియట్ నిర్ణయం మార్గదర్శకం

శాంతిసమావేశంలో ప్రాబల్యంకొరకు స్టాలిన్ సన్నాహాలు

రష్యా రాజ్యాంగ విధానం మార్పు: విషయజ్ఞుల అభిప్రాయం

మాస్కో, ఫిబ్రవరి 2:—సోవియటు రిపబ్లికులోని ప్రతిరాష్ట్రానికి విదేశాంగ వ్యవహారాలయందు సంపూర్ణస్వాతంత్ర్యము నిచ్చుచు, ప్రత్యేక సైనికదళముల నేర్పరచుకొనుటకు అధికార మిచ్చుచు రెండు డిక్రీలు నేటిదినం ప్రకటింపబడినవి.

రష్యా విదేశాంగ శాఖామంత్రి మాల్టావు గారు నిన్నటిదినము సోవియటు పార్లమెంటులో ఉపన్యసించుచు పై మార్పులను సూచించియుండిరి.

మార్పు ఉద్దేశ్యం

విదేశాంగవ్యవహారముల విషయమును సోవియటు రాష్ట్రాలకు పూర్తి స్వాతంత్ర్య మొసగు డిక్రీలో ఈమార్పుయొక్క ఉద్దేశం ఈక్రింది విధంగ వివరింపబడినది:—

విదేశరాజ్యాలతో రష్యాకుగల సంబంధములను అధికముగ వ్యాపింపజేయుటకు ఈ మార్పు ఉద్దేశింపబడినది. విదేశరాజ్యములతో ప్రత్యక్షముగ సంబంధ బాంధవ్యముల నేర్పరచుకొనుటకు ఒప్పందములు గావించుకొనుటకు ప్రతిరాష్ట్రమునకు అధికార మివ్వబడినది.

ప్రత్యేకముగ సైనిక దళములను నిర్మించుకొను అధికారం అన్నిరాష్ట్రములకు రెండవ డిక్రీద్వారా ఇవ్వబడినది. ప్రస్తుతము డిపెన్సుశాఖ పరిపాలన జరుపుచున్న సోవియటు డిపెన్సుశాఖపేరు ఇకమీద సోవియటు రిపబ్లికు రాజ్యాల డిపెన్సుశాఖగ మార్చబడును.

కార్డెలుహలు అభిప్రాయం

వాషింగ్‌టన్, ఫిబ్రవరి 2:— నేటిదినం కార్డెలుహల్ గారితో పత్రికా ప్రతినిధులతో ముచ్చటించినప్పుడు సోవియటు రాజ్యాంగ నిర్మాణములో మార్పావు గారు సూచించిన మార్పులగూర్చి పెక్కు ప్రశ్నలడుగబడెను.

మాల్టావుగారి సూచన ననుసరించి రష్యా దేశం 16 ప్రత్యేక రాజ్యాలుగ మారునని యు, అట్టిస్థితిలో నాలుగు పెద్దరాజ్యాలలో ఒకటిగ రష్యాను పరిగణింప వీలుండునా అని ఒకరు ప్రశ్నింపగ ఈ మార్పులకు సంబంధించిన పూర్తి వివరాలు ప్రకటింపబడువరకు వేచియుండుట ఉచితమని హల్ గారు చెప్పిరి.

రష్యాను అమెరికా అనుసరించునా?

రష్యా రాజ్యాంగ నిర్మాణములో గావింపబడుచున్న మార్పుల తృప్తికరమగు ఫలితముల నొసగినచో అమెరికా సంయుక్త రాష్ట్రములలోని 48 రాష్ట్రములకు విదేశాంగ వ్యవహారములందు స్వాతంత్ర్య మొసగుటకు కార్డెలుహల్ గారు పూనుకొనెదరా యని మరొకరు ప్రశ్నించిరి.

హల్ గారు నవ్వుచు తానింకను ఈ విషయమును గూర్చి ఆలోచించుకొను స్థితికిరాలేదని చెప్పిరి. తాను ఇటీవల మాస్కోకు వెళ్ళినప్పుడు ఈ మార్పు విషయమై కొంతమంది అధికారులు ప్రస్తావనకుగ చెప్పిరిగాని ప్రత్యేకముగ ఏ సంభాషణలో ఈ విషయం చర్చకు రాలేదనియు ఇది కేవలం సోవియటు ప్రభుత్వమునకు సంబంధించిన విషయమని హల్ గారుచెప్పిరి.

యుద్ధానంతర సమస్యల పరిష్కారానికి మార్గం

లండను, ఫిబ్రవరి 2:— ఈ మార్పును గూర్చి రూటరు రాజకీయ విలేఖరి ఇట్లు వ్రాయుచున్నాడు:—

సోవియటు రాజ్యాంగ నిర్మాణంలో విప్లవకరమగు మార్పులను గావించుటకు స్టాలిను సంకల్పించుకొని ప్రథమమున కమింటరను సంస్థను రద్దుచేసెను. ఇప్పుడు రష్యా

2 వ పేజీ చూడుడు



నార్వావైరష్యనుఫిరంగిగుండ్లు

ఎస్టోనియా సరిహద్దువద్ద యుద్ధం

పోలెండులో రోప్నోముట్టడి ప్రారంభం

మాస్కో, ఫిబ్రవరి 2:—

ఎస్టోనియా సరిహద్దులమీద నార్వా అనే పట్టణం ఉంది. నార్వావైపుకు దండెత్తి పోవుచున్న రష్యనుసేన ఉత్తరులుగా అనే పట్టణమును ఆక్రమించెను. ఇది ఫిన్లండు సింధుశాఖతీరమున లూగానదీ ముఖద్వారము వద్ద ఉన్నది. అతిగాక (1) పెట్స్కీ (2) రాకోవైగోరయా (3) టెర్యానా (4) పోక్కూవో (5) వానాకూయెలా (6) ఫెడోరోవ్కా (7) దూబోరోవ్కా (8) పెనాజ్రికుక్క అను పట్టణములను కూడా రష్యనులు ఆక్రమించారు. ఇవన్నియు కింగిసెప్‌కు నైరృతిగా ఉన్నాయి.

రష్యనుసేన లిప్పుడు ఎస్టోనియా రాజ్య సరిహద్దులకు 5 మైళ్ల దూరంలో ఉన్నవి. ఎస్టోనియా సరిహద్దు దాటగానే నార్వా పట్టణం వస్తుంది. ఈ నార్వా పట్టణం ఇప్పుడు రష్యనుసిరంగుల బారులోఉన్నది. రెండువైపులనుంచి రష్యనుసేనలు ఆ పట్టణమును ముట్టడించుచున్నవి. లూగానదీ ముఖద్వారము మీదుగా నార్వానగరం ఉత్తరపు వైపుకు రష్యనుసేనలు త్రోసికొనిపోతూ ఉన్నాయి. మరొక రష్యనుసేన ఓర్లా మీదుగా నార్వావైపుకు పోవుచున్నది. ఈ రష్యనుసేన నార్వాకు 7 మైళ్ల దూరంలోఉంది. తురొక్కనది అనగా నార్వా నదిని దాటివేసేగాని నార్వా పట్టణము రష్యనుసేనలు చేరజాలవు. ఆ నగరమునకు తూర్పుగా ఆనది ఫిన్లండు సముద్రంలోనికి ప్రవహించుచున్నది. పీంపసు సరస్సుకు ఫిన్లండు సముద్రానికి మధ్య జర్మనులపై రష్యనుసేన ఒత్తిడి ఎక్కువైనది. నార్వాకు దక్షిణంగా 20 మైళ్లలో ఉన్న స్కోపు నుంచి రష్యనులు స్లాంట్సి అనే రైలుస్టేషను మీదకు దండెత్తుచున్నారు. స్లాంట్సికి తూర్పుగా 20 మైళ్లలో సామ్రా అనే సరస్సుఉన్నది. దానికి వాయవ్యంగా లూగా నదిఉన్నది. లూగా నదిని రష్యనుసేనలు యీవరకే దాటినని. ఇల్మెను సరస్సుకు పడమరగా యీ ఫిబ్రవరి మాసంలో మంచుకరగి ప్రవహిస్తోంది. అందువల్ల

2-వ పేజీ చూడుడు

శాంతి సమావేశంలో 17 మంది రష్యాప్రతినిధులు

మాస్కో, ఫిబ్రవరి 2:

సోవియటు రాజ్యాంగ నిర్మాణంలో గావింపబడిన మార్పుల ఫలితంగా శాంతి సమావేశంలో సోవియటు కేంద్రప్రభుత్వ ప్రతినిధితోపాటు మరి 16 మంది రష్యా స్వాతంత్ర్యరాజ్యాల ప్రతినిధులు కూడ హాజరుకావచ్చును.

ఈ మార్పువల్ల అంతర్జాతీయ మహాసభలలో రష్యా ప్రతినిధుల సంఖ్య అధికముగ నుండుటవల్ల రష్యాకు ప్రత్యేక లాభములు సమకూరునా అని నేటిదినం పత్రికాప్రతినిధుల సభలో అడుగగా ఈవిషయమై ఊహాపోహాలు గావింప హల్ గారు నిరాకరించిరి.

'పత్రికలు చదవకనే దేశంసంగతి తెలుసుకోవచ్చును'

భారతదేశంలోని విదేశసైనికులకు వారిప్రత్యేకపత్రికే ఉపయోగం

కామన్సుసభలో యుద్ధశాఖమంత్రి ప్రకటన

లండను, ఫిబ్రవరి 2:—

ఇండియాలో ఆగ్నేయ ఆసియాకమాండ్ అన్వర్యాన పనిచేసే సేనలకోసం ప్రత్యేకంగా నడుస్తున్న 'సియాక్' పత్రిక విషయమై కామన్సుసభలో దీర్ఘ చర్చ జరిగింది.

మద్రాసులో, కలకత్తాలో, సిలోన్‌లో కావలిసినన్ని పత్రికలుండగా, సేనలకు మళ్లీ ఒక పేపరు స్థాపించడం దేనికో? ఇంతకూ దాని ఖర్చు ఏ ప్రభుత్వం భరించేటట్లు? అని సర్ ఫ్రాన్సీ రీడ్ ప్రశ్నించగా యుద్ధశాఖా కార్యదర్శి సర్ జేమ్స్ గ్రిగ్ ఈ విధంగా సమాధాన మిచ్చెను. "సియాక్ పత్రిక స్వయం పోషకంగా వుంటుంది. అష్టమ సైన్యానికిగాను స్థాపించిన పత్రిక జయప్రదంగావడం చూచి 'సియాక్' పత్రికను ప్రారంభించారు. లెమురియ నివాసస్థలముల స్థానిక వార్తలు వారికి ముఖ్యములు. మామూలు పత్రికలు సేనలకు కొన్నివార్తలను అందజేయవు. ఆలోపమును 'సియాక్' తీర్చినది- బ్రహ్మపుత్రకు తూర్పునసే ఆ పత్రిక నిర్వయింప బడుతున్నది. సేనలకు ఆ పత్రిక బహు ఆత్మీయమై పోయినది."

ఇండియాలో యుద్ధసేవ చేసే బ్రిటిషు అమెరికను సైనికులు ఆ దేశీయ పత్రికలు చదివి, ఆదేశపు సంగతులను తెలుసుకోవడం మంచిది గాదా! అని సర్ ఫ్రాన్సీ తిరిగి ప్రశ్నించగా, ఆ దేశంలో వుంటున్నారు. గనక దినపత్రికల అవసరం లేకుండానే దేశం సంగతి చక్కగా సైనికులు తెలుసుకో గలరని సర్ జేమ్స్ గ్రిగ్ బదులు చెప్పెను.

దేశీయ వైద్యులసభ

బెజవాడలో 13 వ తేదీ

బెజవాడ ఫిబ్రవరి 3:—

దేశీయ వైద్యం సెంట్రలుబోర్డు మద్రాసులో 7 వ తేదీన జరుగును.

కెప్టను టి. శ్రీనివాసమూర్తిగారి అధ్యక్షతను 13 వ తేదీన 13 వ దేశీయవైద్యుల (యల్. ఐ. యం,) వార్షికసభ బెజవాడలో జరుగును.

రోములో ఫిరంగిధ్వనులు

మిత్రసేనలు కాసినోకు మైలుదూరంలో ఉన్నవి

జర్మనుల గస్టావుదుర్గశ్రేణి ఛేదింపబడినది

ఆల్జీర్సు, ఫిబ్రవరి 2:—

కాసినోకు ఉత్తరంగా జర్మనులు నిర్మించుకొనియున్న గస్టావు దుర్గశ్రేణిని మిత్రసేనలు ఛేదించుకొని చాలామైళ్లు ముందుకు పోయెను. అమెరికనుసేన ముందంజవేయుచున్నచోట తీవ్రపోరాటం, జరుగుచున్నది. కాసినోకు ఉత్తరంగా పెరెల్లీ అనే గ్రామానికి ఒక మైలు తూర్పుగా ఉన్న ఒక ప్రదేశానికి స్థానిసేనలు చేరినని గస్టావుదుర్గశ్రేణిని చాలావరకు అమెరికనుసేన ఛేదించినది. ఆ దుర్గశ్రేణికి వెనకవైపుగా స్వెంటనే అడోల్ఫు హిట్లరు దుర్గశ్రేణి అనబడే మరొక దుర్గశ్రేణి కలదట. ఈ దుర్గశ్రేణి అమెరికను సైనికులకు ఇంకా కన్పించలేదు. కాసినోకు ఉత్తరంగా జరుగుచున్న పోరాటం చాలా ఘోరముగా ఉంది. జర్మనులు విశేషంగా మరణిస్తున్నారు. కాసినోనుంచి రోమునగరానికి పోయే రస్తాపు 3 మైళ్లదూరంలో కాసినోకు ఎగువన కొన్ని పర్వతములను అమెరికనులు ఆక్రమిస్తున్నారు. 3 రోజుల నుంచీ చాలా తీవ్రయుద్ధం అక్కడ జరుగుచున్నది. కాసినో నగరమునకు దక్షిణంగా జర్మను లింకానిలచి కాసినోనగరకక్షణకై పోరాడుచున్నారు. కాసినో నగరాన్ని జర్మనులు ఖాళీచేస్తున్న సూచనలు ఏమీ కన్పించలేదు. కాని, కాసినోలో జర్మనులకు స్థానబలిమి మాత్రము లేదు.

అమెరికనుసేనలు కాసినోనగర పరిసరములో ఉన్నవని కొలంబియా రేడియో ప్రకటించెను.

కాసినోయుద్ధం అంతకంతకు తీవ్రమగుచున్నది. ఒక అమెరికనుసేన ఆ పట్టణానికి పడమరగాను, మరొక అమెరికనుసేన దక్షిణంగాను పోరాడుచున్నది. ఈ రెండవసేన కాసినోకు ఒక మైలుదూరంలో ఉన్నది. కాసినోలో జర్మను లిక నుండజాలరు. రోజుకొక వందమంది జర్మనులు బైదీలుగా పట్టుపడుచున్నారు.

రోమునగరంలో ఫిరంగిమోతలు విన్పించుచున్నవి

రోము, ఫిబ్రవరి 2:—

రోమునగరానికి దూరంగా జరుగుచున్న యుద్ధములోని ఫిరంగుల ధ్వనులు రోమునగరంలో వినిపించుచున్నవనియు, యుద్ధమింకా ఉచ్చస్థాయిలోకి రాలేదనియు రోమ్ రేడియో నేటిరాత్రి ప్రకటించింది.

రోమునగరానికి 18 మైళ్ల దూరంలో రోము - కాపువా రైలుమార్గము మీద సిస్టెర్నియాకు పడమరగా మిత్రసేనలు ముందంజవేయుచున్నవి. కాంపోలియోను అను పట్టణములోను సిస్టెర్నియాలోను ఇంటింటిలోను మిత్రసేనలు చొరబడి సంపులసమరము చేయుచున్నవి. దీనిని బట్టి చూడగా కోస్తానుంచి 15 మైళ్ల లోతట్టుగా మిత్రసేనలు ముందుకు పోగల్గినవని తెలియుచున్నది. రోము-కాపువా రైలుమార్గమును ఒక పార్శ్వము నుంచి ఆవరించినవనియు, అప్పియను రస్తాను చేరినవనియు తెలియుచున్నది.

కోస్తావద్దను బ్రిటిష్ యుద్ధనావలు కోస్తా నుంచి 11 మైళ్ల దూరంలో ఉన్నటువంటి లిట్టోరియా అనే విమానాశ్రయం మీదకు ఫిరంగులను కాల్చుచున్నవి. ఇది రోము నగరానికి రెండవ విమానాశ్రయములలో కెల్ల పెద్దది. ఇందువల్ల చాలా విధ్వంసమగుచున్నదని జర్మనురేడియో ప్రకటించినది. జర్మను లింకను కొన్ని దుర్గములను నిర్మిస్తున్నారు కనుక భారీప్రమాణంగా జర్మను లొక పెద్ద ఎదురుదాడి సాగించగలరని తోచుచున్నది.

కాసినోవద్ద పోరాడుచున్న మిత్రసేనకున్నూ రోమువైపునకు దండెత్తుచున్న మిత్రసేనకున్నూ మధ్య 60 మైళ్ల దూరము కలదు. రోమునకు పోయే అప్పియా రస్తామీదుగా ఒక సేనయున్నూ కాసిలీనా రస్తామీదుగా మరొక మిత్రసేనయున్నూ ముందంజవేయుచున్నవి.

కాంపోలియోనువద్ద ఇప్పుడు పోరాటం జరుగుచున్నది. ఇది రోమునగరానికి 16 మైళ్ల దూరంలో ఉన్నది. సిస్టెర్నియా అనే పట్టణం అప్పియను రస్తామీదనే ఉన్నది. అక్కడ ఒక మిత్రసేన పోరాడుచున్నది. అప్పియను రస్తాపంట దానికి పడమరగా రైలుమార్గం దగ్గర 5 మైళ్ల పొడుగునను జర్మనుసేన కందకములు త్రవ్వుకొని స్థావర మేర్పరచుకొనుచున్నది.

అష్టమ సైన్య పురోగమనం

అడ్రియాటికుక్క కోస్తావద్ద బ్రిటిష్ అష్టమ సైన్యంలో చేరిన కెనడా పటాలములు టోలోలోవిల్లా గ్రాండీ రస్తాకు అడ్డంగా ముందంజవేయుచున్నవని జర్మను వార్తలు నేడు వచ్చినవి.

జయప్రకాశనారాయణ

పంజాబు అధికారు లేమీ ఎరుగరట!

లాహోరు, ఫిబ్రవరి 2:—

భారత ప్రభుత్వ వుత్తర్వుల ననుసరించి జయప్రకాశ నారాయణగారిని ఇంకా పంజాబు రాష్ట్రంలోని జెయిల్లోనే వుంచారట. న్యాయస్థానానికి తీసుకువచ్చి వారిని విచారణచేసే సంగతి లాహోరులోని పంజాబు ప్రభుత్వ అధికారుల కేమీ తెలియదట!

ఫ్రెంచి - అరబ్బీ సంఘర్షణలు

మొరోకోలో ఆందోళన

లండను, ఫిబ్రవరి 2:—

ఫ్రెంచి మొరోకోలో ఫ్రెంచి అధికారులకు అరబ్బీ జాతీయవాదులకు సంఘర్షణలు చెలరేగినవని తెలియ వచ్చింది.

ఆల్జీర్స్‌లోని ఫ్రెంచి అధికారులను యీ విషయమై ప్రశ్నింపగా వారు ఔనని, కాదని ఏమాటా ఇంతవరకూ అనలేదు.

బర్లినుపై విమానదాడి

ఉత్తర ఫ్రాన్సుమీద మిత్రవిమానాలు

లండను, ఫిబ్రవరి 2:—

ఆర్. ఏ. యఫ్. విమానాలు నిన్నరాత్రి బర్లిను నగరమును బాంబులేసెను. ఉదయం ప్రశాంతతోనుండి బ్రిటిషు విమానాలు మధ్యాహ్నంనుండి దాడులకు జెళ్లసాగెను. ఈ విమానాలు ఉత్తరఫ్రాన్సుయందలి లక్ష్యాలను బాంబులేసి తిరిగి వచ్చినవని తెలుస్తున్నది.

అమెరికను బాంబర్లుకూడా యీవారం ఉత్తర ఫ్రాన్సుమీద వెళ్లి శత్రుసైనికలక్ష్యాలపై దెబ్బతీసెను.

ఈ ఏడాదే యుద్ధం ముగించెయ్యాలి

మాంట్గమరీ మనోవ్యథ

నాకీయుద్ధంతో విసుగెత్తిపోయింది

లండన్, ఫిబ్రవరి 2:—

బ్రిటిషు దండయాత్రసేనల సేనాని జనరల్ మాంట్గమరీ ఆగ్నేయ ఇంగ్లండులోని ఒక పట్టణంలోని సైనికుల ఎదుట ఇల్లా చెప్పాడు:—స్థైర్యతీరుతామనే మంచినమ్మకం కలిగితేసేగాని ఏసేనను గూడా నేను యుద్ధరంగంలో దింపను. ఎన్నటికీ అంతే. ఓటమిఅనే ప్రశ్న రానేరాకూడదు. అట్లాంటిశంక ఏమన్నావుంటే ముందుఅడుగుపెట్టేది లేనేలేదు. ఈ సంగతి మీరంతా తెలుసుకోవటం ముఖ్యం. రెండవరంగం కోసం పెద్దసైన్య సమీకరణ చేస్తున్నాం. నాకూ, మీకూ, పరస్పరపరిచయం అవశ్యం అవసరం.

జర్మను సైనికుడు వ్యూహరచన చెరిగి నేనాని ఆజ్ఞలను చక్కగా పాటిస్తాడు. బాగానిలచి పోరుతాడు. ఎంత పట్టావున్నా బ్రిటిషు సైనికుడు అతన్ని కొట్టగలడు.

'ఇన్ని ఏండ్లక్రిందట ఈ యుద్ధం ఆరంభమైంది. నాకు విసుగెత్తిపోయింది' యుద్ధం ఏదోవిధంగా ముగించెయ్యాలి. యుద్ధం మొదలుపెట్టినప్పుడు ఎప్పుడు ముగుస్తుందో చెప్పలేం. కాని ఇప్పుడట్లాకాదు. ఎప్పుడు ముగుస్తుందో స్పష్టంగా చెప్పగలం. ఈ ఏడాదే ముగించెయ్యటానికి మనం గట్టి ప్రయత్నం సన్నాహం చెయ్యాలి. మనం అల్లా చెయ్యగలం. చేసి తీరుతాం. మన మంతా కలసి ఈ పాలున అంత్య విజయాన్ని సాధించాలి.

'నేను ఇండియాకు పోవడంలేదు'

రూజువెల్టు సతి ప్రకటన

వాషింగటను, ఫిబ్రవరి 1:

ఇదివరలో, రూజువెల్టు సతి భారతదేశానికివెళ్లి, అచటి అమెరికను సైనికకేంద్రాలను పరిశీలించునని, ప్రకటింపబడిన వార్తలగురించి ఆమెను ప్రశ్నింపగా "నేను ఇండియాకు వెళ్లనున్నానని ప్రబలిన వదంతులపట్టి ఆధారమున్నా లేదు." అని జవాబిచ్చినది.

టెండరు

ఉడ్డడుయిన

వేరుశనగనూనె

ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలలలో నెలఒకటికి 1000 టన్నులు చొప్పున సప్లయిచేయుటకు

పేరుపొందిన మిల్లుదార్లు, మర్చంట్లనుండి టెండర్లు కావలయును.

(పూర్తి మొత్తమునకు టెండరు యివ్వజాలనిచో, నెలసరి కనీసము 100 టన్నులకు టెండరు యివ్వవచ్చును.)

అమ్మకపుదారుల స్టేషనునుంచి ఎఫ్.బి.ఆర్.రు సప్లయిచేయవలెను.

తక్కువ మొత్తపు టెండరు అంగీకరింపబడును

పూర్తి వివరములకు క్రింద వారికి వ్రాయుడు:

THE VICTOR OIL CO., LTD.,
11, Clive Street, CALCUTTA.



సహజంగా, ఆమె తన ముద్దుల కుమారుణ్ణి చూసుకొని గర్వపడుతున్నది. అయితే, ఈ తల్లి లభ్యమయ్యే గర్భాశయ రోగ నివారణ ఔషధాలలో ఉత్తమమయిన శాంతి అశోకను సేవించి, స్త్రీల ఆరోగ్యాన్నీ అందాన్నీ నాశనంచేసే ప్రత్యేక స్త్రీ వ్యాధులు రాకుండా తనను కాపాడుకొని సుఖంగా వున్నది.

శాంతి అశోక

ఉత్తమ గర్భాశయ రోగనివారిణి

శాంతి ఔషధాలయం, తణుకు, ప. గోదావరి

సోల్ ఏజంట్లు:-శ్రీ కృష్ణా ఎవరల్ స్టోర్సు, తణుకు

SAK 5 TG

వేలము నోటీసు

విశాఖపట్నం జిల్లాబోర్డుతాలూకు

పబ్లిక్‌వర్క్సుటులు 1944-45 సం॥కు ఫిబ్రవరి 19, 21 తేదీలలో వేలము చేయబడును. ఇతర వివరములకు జిల్లాబోర్డు ఆఫీసులోగాని, జిల్లాబోర్డు యింజనీరు ఆఫీసులోగాని, లోకలుఫండు ఆస్పత్రాంటు ఇంజినీరు, ఓవర్‌సీర్ల ఆఫీసులలోగాని పోగట్టా చేయవచ్చును.

ప్రెసిడెంటు,
జిల్లాబోర్డు, విశాఖపట్నము.

ఉచితము

అచ్చబంగారానికి, వర్ణము, డిజైను అందములలో ఏమాత్రము తీసిపోని మా మాడరన్ న్యూగోల్డు, దానితో చేయబడిన ఆభరణాల ఏజన్సీకి నేడే వ్రాసుకుని, సెలకు రూ 725/-లు గడించు కొనండి. పతకము గల ఒక హారము, ఒక జత చెవిపోగులు, ఒక జత గాజులు, ఒకఉంగరం, 4 తులాల మాడరన్ న్యూగోల్డు శాంపిలుగా పంపబడును. పూర్తి క్యాటలాగు, ఏజన్సీ షరతులు ఉచితంగా పంపబడును. 1 (2-69)

MODERN GOLD INDUSTRIES,
(A. P.) P. O. Box 203, Lahore.

ఆమె కీళ్లవాతానికి గురియైనది

కృష్ణన్‌తో అమోఘమైన గుణాన్ని పొందింది

కీళ్లవాతానికి చికిత్స అశ్రద్ధచేస్తే, అది భయంకర వ్యాధికి శరీరం గురికావడం సంభవిస్తుంది. ఈ దిగువ జాబుచదివిన ఆమెకు అదే సంభవించింది:—

"కృష్ణన్ సాల్ట్సు ద్వారా నేను పొందిన అమోఘమైన గుణాన్ని మీకు తెలుపకుండా యింకా ఒకరోజుకూడా గడవలేను. నాకు కాళ్లు, చేతులు, ముఖ్యంగా మోకాళ్లలో, కీళ్లవాతంతో దారుణంగా బాధపడ్డాను. నా దురదృష్టంవల్ల దాన్ని అశ్రద్ధచేశాను. అది క్రమేణ ముదిరిపోయినది. మందు పుచ్చుకుంటూ, పత్యంచేసినా తగ్గలేదు. అప్పుడు మీ ప్రకటనలను చూచి ఒక కృష్ణన్ సీసాను తెప్పించుకున్నాను. మీరు వ్రాసిన ప్రకారం దాన్ని కొద్దిరోజులు సేవించేసరికి, బాధ క్రమేణ తగ్గిపోయింది. అప్పటికి కృష్ణన్ యింకా పుచ్చుకుంటూనే వున్నాను. సాధు, కొన్నివారాలనుంచి కీళ్లవాతపు సూచనలుకూడ లేవు" ఎల్. డబ్ల్యయు. పతి.

కీళ్లవాతం కృష్ణన్ సాల్ట్సుయొక్క శక్తిని అతిక్రమించలేదు. మీరు కృష్ణన్ సేవించేటప్పుడు ఈ బాధలకు మూలకారణమైన, సూదిమొనలాంటి యూరిక్ ఆమ్లము అణువులు, హానిరహితమైన ద్రవంగామారి, మీ శరీరంలోంచి శుభ్రపర్చబడును. అంతేగాక కృష్ణన్‌సాల్ట్సు లివరు, మూత్రపిండము, పేగులకు చురుకు కలిగించును.

అన్ని స్టోరులలోను, కెమిస్టులవద్ద, జనరులలోను లభించును. Kruschen.

No. 4

Sunshine
సన్‌షైన్ గ్లాస్

మీ బిడ్డల రక్షణకు

బిడ్డల ఆహారమను గ్లాసులో రికెట్సు వ్యాధినుంచి కాపాడు బలమున్న 'డి' కలదు. పాలిపోయిం డా కాపాడు లోహముకూడ కలదు. యీ రెంటి సుగుణాలవల్లనే అదంత ప్రశస్తమైనదిగా పరిగణింపబడింది.

ఏ కాలంలోనైనా దొరుకుతుంది.

క్రొత్తగాను భద్రంగాను ఉంటుంది

మామూలు పాలు త్రాగటంవల్ల వచ్చిన అజీర్తి, విరేచనాలు, రక్తలేదనాలు, క్షయ మొదలైనవి నుండి తప్పించును.

మంచి పాపులన్నింటిలో దొరుకుతుంది.

G6

కాశ్మీర్
దగ్గుల అమోఘమైనమందు

గంటల పంచాంగం

స్వభాను సం॥ మాఘ శు॥ ఏకాదశి 1944 సం॥ ఫిబ్రవరి 4 శుక్రవారం

ఉ॥ ఏ తె 5-26 కో ఉ 9-48 వర్జ్యం మ 3-35 ల 5-14 కు.

శు॥ ద్వాదశి ఫిబ్రవరి 5 శనివారం

శ॥ ద్వా తె 6-3 మృ ఉ 10-38 వర్జ్యం రా 7-30 ల 9-11 కు.



ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ మాఘ శు॥ ఏకాదశి

శుక్రవారము

సోవియట్ సంస్కరణలు

మోలొటోవ్ ప్రకటించిన సోవియట్టు రాజ్యాంగసంస్కరణలు మొట్టమొదట ఆశ్చర్యం కలిగించకపోవు. ప్రతి ప్రభుత్వానికీ ఈనాడు విదేశాంగ, సంరక్షణశాఖలు అతిముఖ్యములై వుండగా, ఆ రెంటి విషయంలో ఇకమీద రాష్ట్రీయ స్వాతంత్ర్యం వుంటుందని సోవియటు రష్యా నాయకుడు ప్రకటించడం అబ్బురం కాదా?

విదేశాంగనీతి ప్రభుత్వం అనుసరింపవలసిన సంరక్షణవిధానమును నిర్ణయిస్తుంది. యుద్ధసమయంలో ఇవి రెండు అవినాభావ సంబంధం కలిగి వున్నవి. యుద్ధసమయంలో ప్రతిప్రభుత్వం కేంద్రంలో విదేశాంగ, సంరక్షణశాఖల వ్యవహారాల రెంటిని సమీకరించుకొంటుంది. ఈ శాఖలలో 'పాక్షిస్థాన'యానికి ఏ కేంద్ర ప్రభుత్వమూ అంగీకరించదు. అట్టితరి అధికార సర్వస్వం మూర్తీభవించిన సోవియట్ రష్యా ప్రభుత్వం మొలోటోవ్ ప్రతిపాదనలను ఆమోదించి పార్లమెంటుచేత కూడా అంగీకరింపజేయడం సాహసమనుకొందుమా? లేక దూరదృష్టితో కూడిన చాణక్యమనుకొందుమా?

రాష్ట్రీయ స్వాతంత్ర్య ప్రతిపాదనలను గురించి చేసిన ప్రకటనలో మొలోటోవ్ పలికిన పలుకులలో రష్యనుల నేటి ఏకైక దేశ భావగర్భితమైవున్నది. బాల్టిక్ రాజ్యములు తమవే, తమకే చెందిపోవలెను. ఎంత వేగం అవి లభ్యమైతే అంతమేలు అని రష్యనులు పట్టుపట్టి వున్నారు. లిథువేనియా, లట్వియా, ఎస్టోనియా, మాల్డేవియా, కరేలియా, ఫిన్లాండు రిపబ్లిక్ దేశములను సోవియట్ రాష్ట్రసమాఖ్యలో చేర్చుకొనువరకు వారు విశ్రమింపరు. అందుచేత రష్యనుల సాహసానికి కారణం లేక పోలేదు. బాల్టిక్ రాజ్యరంగంలో నూతనాధ్యాయం ఆరంభం కానున్న దని మా అనుమానం. ఈ సమయముననే ఎస్టోనియా సరిహద్దులోకి సోవియట్ బలములు ప్రవేశించినవన్న విషయం గమనార్హం.

సుప్రీం సోవియట్‌లో యూక్రేన్ ప్రభుత్వ ముఖ్యులు "పోలండులో 'కర్జన్ లైను' కు పశ్చిమంగావున్న నాలుగు జిల్లాలు తిరిగి యూక్రేన్ రాష్ట్ర అధీనం కావలెను" అని గావించిన ప్రసంగం ఈ అనుమానాలను మరింత అధికంచేస్తున్నది.

రష్యనుల సాహసానికి మరొక కారణం కర్జన్ మాటలే. పూర్వం బ్రిటిష్ జాతిసమితిలో, ఆ దేశం పేర, ఈ దేశం పర తన పట్టును పెంచుకొని మొగ్గును తన వైపు ఏటేటట్లు మలచుకుంటూ వచ్చింది. యుద్ధానంతరం ఏర్పడ గల 'జాతిసమితి' రూపాంతర మగు శాంతిస్థాపకసంస్థలో, సువిశాలమైన భూఖండంపై అధికార సర్వస్వం గల తమ కెందుకు మొగ్గు వుండరాదని రష్యనులు యోచనచేసినట్లున్నదని అనడం అతిశయోక్తి కాదనుకుందుము.

అమెరికా విదేశాంగ మంత్రి కార్డెల్ హల్లును ఈ విషయమై ఒకరు "విలేఖరి ప్రశ్న వేయగా, ఏ సంగతీ ఊహించడానికి లేదు"ని సమాధాన మిచ్చెను. అమెరికాలోని 48 రాష్ట్రములకు 'విదేశాంగ వ్యవహార నిర్వహణ'కు స్వతంత్రాధికార మిచ్చేవిషయం సంగతి మరొకవిలేఖరి ప్రశ్నించగా ఆ విషయం అప్రస్తుత మని కార్డెల్‌హల్ తప్పించివేసెను. పూర్వం అమెరికా రాయబారిగా రష్యాలో నుండిన జోసెఫ్ గ్రూ రష్యా నూతనోద్యమాన్ని ప్రశంసించినప్పటికీ కార్డెల్‌హల్ మనసులో మాత్రం అనుమానం గాఢంగా వున్నట్లే తోస్తుంది. మాస్కోలో రాజ్యత్రయ ముఖ్యుల సమావేశంలో లీలగా ఈ సంగతిని గురించి రష్యను ఉద్యోగప్రముఖు లెవరో ప్రస్తావించి రని హల్‌గా రన్నారు. పూర్తిగా వివరములు తమకు చెప్పక రష్యనులు దాచిపెట్టిరని హల్ అనుమానంకాబోలు!

అయితే, రష్యా ప్రభుత్వం ప్రవేశపెట్టిన విదేశాంగ వ్యవహార కేంద్రాధికార రాష్ట్రీయ స్వాతంత్ర్యం సంపూర్ణమా? అని అడిగితే 'ఔన'ని చెప్పజాలము. వివిధరాష్ట్రాల విదేశాంగశాఖలకు అనుగుణంగా ఏకరష్యా విదేశాంగశాఖ నూత్నంగా నిర్మాణ మవుతుందని మొలోటోవ్ వెల్లడించెను గదా! అవసరమైనపు డెల్ల రాష్ట్రముల విదేశాంగ వ్యవహారముల రూపురేఖల దిద్దడానికి కేంద్ర రష్యాశాఖ వుండనే వుంటుంది. కనుక సోవియట్ ప్రభుత్వ విదేశాంగనీతికి, రాష్ట్రముల విదేశాంగవ్యవహార వైఖరి విరుద్ధంగా నడుస్తుందనే భయంలేదు.

పత్రికల కాగితం కోటాలను హెచ్చింపవలెను

రాబోవు భారత శాసనసభలో తీర్మానము

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:—

భారతపత్రికలకు సంబంధించిన విషయములనుగూర్చి కేంద్ర శాసనసభ్యులు అత్యంతశ్రద్ధ వహించుచున్నారు. వచ్చేసోమవారము ప్రారంభమగు భారత శాసనసభలో యిందువిషయమై వారు చాల తీర్మానములను ప్రతిపాదింప నోటీసిచ్చియున్నారు. భారతదేశములోనికి వచ్చు వార్తలపైనను సరే, భారతదేశమునుండి బయట్లు వార్తలపైనను సరే నిరంతరాయముగా పంపనివ్వవలెననీ కాంగ్రెసు, సమవలిస్టు పార్టీలకు చెందిన ఆగ్రహసభ్యులు కోరుచున్నారు. ముఖ్యముగా భారత పత్రికలు గావించు వ్యాఖ్యానముల పైనను, భారతదేశ ఆంతరంగికస్థితిగతుల విషయమైనను బాధ్యులను నాయకులు గావించు ప్రకటనలపైనను యెట్టి నియమనిషేధములు విధింపరాదని వారు కోరుచున్నారు. సురియు సైనిక భద్రతకు అవసరమైనంతవరకే వార్తలను పరిశీలింపవలెను గాని, రాజకీయేత్యాదికారణములవల్ల వార్తలను పరిశీలింపరాదని వారు కోరుచున్నారు.

పత్రికలకు కావలసిన కాగితమును భారతదేశములోనికి యెక్కువగా దిగుమతి చేయవలెననియు, పత్రికలు యెక్కువ పుటలను యెక్కువ వార్తలను ప్రచురింప వీలగుటకుగాను న్యూస్ ప్రింటు కోటాలను హెచ్చింపవలెననియు ఏ. సి. వర్తాగారు కోరుచున్నారు.

భారత పత్రికారచయితల స్థితిగతులను విచారించి, వారస్థితిని గ్రహించను, అమెరికా యందలి పత్రికారచయితల స్థితితో సమానము గావించుటకు మార్గములు సూచించుటకుగాను కొంత మంది భారత శాసనసభ్యుల తోడ్కొని విచారణసంఘ మేర్పరుపవలెనని సర్దార్ శాంతసింగారు కోరుచున్నారు.

హింసాస్థాన్ వైర్సు, సేమవల్ కాలు పత్రికలపై గావింపబడిన నిషేధపుటుత్తరువులు వచ్చింపుటకు ఒక విరామతీర్మానం ప్రతిపాదింప సర్దార్ మంగళసింగారు నోటీసిచ్చియున్నారు.

ఢిల్లీలో ఆర్యమహాసభ

13 వ తేది "ఆర్యకాంగ్రెసు దినం"

ఢిల్లీ, ఫిబ్రవరి 2:—

బ్రహ్మాండమైన ఆర్య కాంగ్రెసు సభ ఢిల్లీలో ఈనెల 20, 21, 22 తేదీలలో జరుగనున్నదని అఖిల భారత ఆర్య కాంగ్రెసు కార్యదర్శి తెలియజేస్తున్నాడు.

దేశమంతటా ఆర్యులు 13 తే 'ఆర్య కాంగ్రెసు దినము' ను జరుపవలెనని ఆయన విన్నపము.

ఈనెల 6 తే నుండి 13 తే వరకు 'ఆర్య కాంగ్రెసు' వారమును జరుపవలెనని ఆర్యులందరిని ఆయన కోరుచున్నాడు.

ఢిల్లీ సభామండపానికి 'ఆర్యనగర'మని నింపాద్వారమునకు 'శ్రద్ధానంద ద్వార'మని నామకరణం చేయబడినది. సభకు 3000 మంది ప్రతినిధులు విచ్చేయుదురని అనుకుంటున్నారు. హైదరాబాదు (దక్కన్), బొంబాయి, కలకత్తా ప్రాంతముల నుంచి సభలో పాల్గొంటామని వందలకొలదిమంది వద్దనుంచి సభాకార్యదర్శికి ఉత్తరములు వచ్చినవి.

డా॥ శ్యామప్రసాద్ ముఖర్జీ సభ కధ్యక్షత వహిస్తారు. ఆ సభతో బాటుగా ఆర్య మహిళా సభ, ఆర్య విద్యాబోధకుల సభ, ఆర్యమత ప్రచారకుల సభ, ఆర్య యువజన సభలు జరుగుతవి. సభాధ్యక్షులు 20 వ తేదీన ఢిల్లీ వస్తారు.

మధ్యప్రాచ్యవ్యవసాయ పునరుద్ధరణ చర్చలు

ఇండియా ప్రాతినిధ్యం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:—

మధ్యప్రాచ్యంలో వ్యవసాయ పునరుద్ధరణ విషయం చర్చించడానికి ఈ మాసంలో కెయిరోలో సమావేశమయ్యే మధ్యప్రాచ్య సస్యయి కౌన్సిల్‌సభకు సి. హెచ్. పార్, మియాన్ అబ్దుల్ హుసేన్ (పంజాబ్ విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్) గారలను ఇండియా ప్రభుత్వం పంపిస్తున్నది.

సభలో జరిగేచర్చల నన్నిటినీ సావధానచిత్తులై విని వచ్చి, ఇండియా ప్రభుత్వానికి వారిద్దరు సంగతి సందర్భాలను తెలియజేస్తారు. (స్వ. బి.)

న్యాయమూర్తిగా సేనాపతి నియామకం

ఆస్ట్రేలియాలో సమస్య

కాన్‌బెరా, ఫిబ్రవరి 2:—

న్యూగినీరంగంలో యుద్ధసేవలో వున్న ఒకసైన్యాధిపతిని విక్టోరియా రాష్ట్రీయ ప్రభుత్వం తమసుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియోగించింది.

ఈ నియామకం కేంద్రప్రభుత్వవర్గాలకు ఆశ్చర్యం కలిగించినట్లు తెలుస్తున్నది. దాని సంగతి తనకేమీ తెలియదని ప్రధాని కర్టిన్ తెలియజేసెను. ముందుగా కేంద్రానికి విక్టోరియా తెలియకేయవద్దా? అని ఆయన ప్రశ్న.

'తెలియడాని కేమున్నది? మానియామ కంవార్త వినగానే, కేంద్రప్రభుత్వం సర్ ఎడ్మండ్ హెర్రింగును యుద్ధసేవనుండి విముక్తినిచేస్తుందనుకున్నాము' అని రాష్ట్రీయప్రభుత్వవర్గాలలో అనుకుంటున్నారని తెలుస్తున్నది.

న్యాయమూర్తిగా నియామక మయిన సైన్యాధిపతి పేరు సర్ ఎడ్మండ్ హెర్రింగ్.

71 ప్రయాణికుల రైళ్లు ఆపుదల

యస్. డబ్ల్యూ. రైల్వే అధికారుల నిశ్చయం

లాహోరు, ఫిబ్రవరి 2:—

నేలబొగ్గు దొరకకపోవుటవల్ల యస్. డబ్ల్యూ. రైల్వే అధికారులు రేపటినుండి 71 ప్రయాణికుల రైలుబండ్లను రద్దుచేయుటకు నిశ్చయించినట్లు ప్రకటిలమైనది. వాటిలో 32 రైళ్లు ప్రధానమార్గాలలోను, మరి 32 బండ్లు బ్రాంచిలైనులలోను ప్రస్తుతం నడుస్తున్నవి.

కలకత్తాలో చావులు

కలకత్తా, ఫిబ్రవరి 2:—

నిన్న కలకత్తా ఆసుపత్రులలో 18 మంది నిరుపేదలకు గోనెసంచులు దొరకక చనిపోయారు. వీరి మంది కొత్తగా చేరారు. 30 మంది ఆసుపత్రులు వదిలిపోయారు.

ఇంగ్లండులో "విడాకులు"

ఏబదిరోజుల క్రింద, ఆంగ్ల దేశంలో విడాకులు ఇవ్వబోయేయున్న దంపతుల సంఖ్య పాలుకు పదిటున 150 వుండేది. గత మహాసంగ్రామంలో ఈ సంఖ్య 3, 4 వేలకు పెరిగింది. నేటి సంగ్రామకాలంలో ఈ సంఖ్య పాలుకు 12 వేలవరకు పెరిగింది.

కాంగ్రెసు శాసనసభ్యుల సమావేశం

బూలాభాయి దేశాయిగారు ఒప్పుకోలేదు

కాశీ, ఫిబ్రవరి 2:—

సెంట్రల్ అసెంబ్లీ సమావేశం దగ్గరకు రావటంతో రాజకీయ పరిస్థితుల చర్చించటానికి కేంద్ర రాష్ట్రశాసనసభల కాంగ్రెసు సభ్యుల సమావేశం జరపటానికి ప్రయత్నం జరుగుతోంది. కాని కాంగ్రెసుపార్టీ పీఠదారు యీ లాభాలు దేశాయిగారు అందుకు అంగీకరించలేదని తెలుస్తోంది. వ్యక్తిగతంగా ఢిల్లీలో కొందరు సభ్యులు సమావేశ మవటానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

దేశముఖ్ గారు పుత్తిగం రాయగా ఈ వుద్దేశ్యాన్ని 70 మందిలో 12 గురు ఖండించారట. సంపూర్ణానందగారు రిందుకు ఇచ్చిగించటంలేదు. ఇల్లాంటి ప్రయత్నాలు చేసి కాంగ్రెసుబలాన్ని క్షీణింపజేసేవరులు పూరికేవుండటం మంచిదని ఒక కాంగ్రెసు నాయకు డన్నాడు.

బరోడామహారాజు వివాహం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:—

ఏకపత్నీ వివాహశాసనాన్ని ఉల్లంఘించినందుకు బరోడా మహారాజుగారిని పదవినుంచి తొలగించవలసిందిగ స్టేటుకౌన్సిలుకు నోటీసిచ్చిన తీర్మానానికి బాలటులో 15 వ స్థానం వచ్చింది.

న్యాయవాదుల సనదుల సస్పెన్షను

అధికార దుర్వినియోగం

లాహోరు, ఫిబ్రవరి 2:—

తగిన ఆధారం చేపంకా పాపర్ బాబాలలో క్రిమినల్సులకు అప్పీలుకు సమ్మతించారనే కారణాన 9 గురు న్యాయవాదుల సనదులను 1½ మాసాల మొదలు 6 మాసాలవరకు రద్దుచేస్తూ పంజాబు ప్రధాన న్యాయమూర్తి, న్యా॥ అబ్దుల్‌రషీద్, న్యా॥ రాంలాల్ గార్లు ఇవాళ తీర్పునిచ్చారు. మరొకరిని మందలించి వదిలేశారు. వారంతాగూడా రూ 50/- మొదలు రూ 100 వరకు భద్రులు ఇచ్చుకోవాలెనని గూడా నిర్ణయించారు. ఇకముందు ఇల్లాంటి నేరాలుచేస్తే సహించేదిలేదనీ, ఇప్పటికే క్రిమినల్సులవారి విషయంలో హెచ్చరించారనీ, సదరుకోర్టు వారియొక్క వారి జ్యూరిస్ డిక్షనులోని న్యాయవాదులయొక్క ప్రతిష్టను నిలపవలసి వుందనీ, పాపర్ బాబాలలో అప్పీళ్లు నిబంధనలు స్టీడర్లకు తెలియకంటే తామంగీకరించమనీ చెప్పారు.

మార్షల్ దీవులలో మిత్ర విజృంభణ

రాయిదీవి అమెరికనుల వశమయ్యెను

పెరల్‌హార్బరు, ఫిబ్రవరి 2:—

అమెరికనులు మార్షల్ దీవులలో యుండే రాయిదీవిని ఆక్రమించినట్లు అధికార ప్రకటన వెలువడుచున్నది.

క్వాజాలీన్, నామూరు దీవులలో అమెరికను సేనలు దిగినవి. అక్కడి పోరాటం అనుకూలంగా సాగుచున్నది.

నామూరుదీవి ఉత్తరభాగములో కట్టుకడపటి ప్రాంతమందు శత్రుసేన లున్నవి. క్వాజాలీన్‌లో మన సేనలు స్థిరస్థానం ఏర్పరచుకొని శత్రువును చెదరకొట్టుచున్నవి.

మన విమానాలు, నావలు ముందుగనే తీవ్రముగా దెబ్బతీసి శత్రుదళములను శిథిలపరచిన కారణమున యీ మూడు స్థానాలలో మన సేనలు విశేష ప్రతిఘటన లేకుండా దిగగల్గెను. అమెరికను నావ లేమీ నష్టం కాలేదు. మైనికుల నష్టాలు చాలా తక్కువ. శత్రువు బాగా దాడిని నిరీక్షించలేదనే విషయం యిప్పుడు విదితమగుచున్నది.

శత్రుస్థావరాలు దోరికెరి

క్వాజాలీన్ దీవిలో అనేక ఎజన్లు శత్రుస్థావరాలు పట్టుపడినవని బర్మా వైద్యోత్యోగి తెలిపెను.

రాయిదీవిలో ప్రశస్తమైన విమానాశ్రయం కలదు. మిత్రబాంబులు సరోయైన ఈ విమానాశ్రయం తిరిగి మరమత్తుకాగానే మిత్రవిమానాలకు స్థావరాశ్రయం కాగలదు. ట్రక్ అనే జపాను సంకాస్థావరం యిక్కడికి 930 మైళ్లలోపు నుండేటిది. అమెరికను బాంబర్లు సులువుగా ట్రక్ పై విమానదాడి చేసి బాంబులేయ వీలగును.

జపానువారి ప్రవేశమైన సర్వలోకాలలో అమెరికను సైనికప్రభుత్వం స్థాపించి నిర్వహించటానికి సుశిక్షిత ప్రజా అధికారులు అక్కడికి సంపబడుచున్నారు.

ఈజిప్టులో మలేరియా ప్రజలను హింసిస్తున్నది

వీధులలో అనాథ శిశువులు

అధికార్ల నివారణ చర్యలు

కైరో, ఫిబ్రవరి 2:—

ఈజిప్టులో మలేరియాబాధ అపరిమితంగా వుంటున్నది. క్రమంగా ఉత్తరదిక్కున వ్యాప్తి అవుతున్నది.

త్వరగా నివారణ ప్రయత్నములు జరగకపోతే, వచ్చే వర్షాకాలంనాటికి పీడితుల సంఖ్య ద్విగుణీకృతం మవుతుందని అధికార్లు ప్రజలను హెచ్చరించారు.

కుటుంబాలు, కుటుంబాలు జ్వరపీడితులై తిరిగి కోలుకోలేక నానాఅవస్థలు పాలవుతున్నవి.

పూర్వం 10 లక్షలమంది రైతులు సాగుచేసిన పొలం నేడు బీడుపడివున్నది.

తల్లిదండ్రులు మరణించి, దిక్కులేని బిడ్డలు తిండికోసం ఆపంచ, ఈపంచ తిరుగుతున్నారు.

అధికార్లు అనాథల కసేకులకు వస్త్రదానం చేశారు. మురికినీళ్లుచేరిన ప్రదేశములన్నిటినీ శుభ్రం చేయిస్తున్నారు.

టర్కీ భూకంపం సప్తాలు

అంకారా, ఫిబ్రవరి 2:—

టర్కీ భూకంపంలో 995 మంది మరణించిరని, 984 మంది గాయపడిరని, 1500 ఇండ్లు నాశనమైనవని, 612 ఇండ్లు నష్టపడినవని దేశీయ శాఖా మంత్రి తెలియజేసెను.

సోవియట్ నిర్ణయం

1-వ పేజీ తరువాయి

లోని అన్ని రాష్ట్రాలకు విదేశాంగ వ్యవహారములందు పూర్తి స్వాతంత్ర్య మివ్వబడినది. కాలపరిస్థితులకు అనుగుణ్యంగాను, ప్రపంచంలో రష్యాకు అత్యధికమగు ప్రాబల్యం ఏర్పడుటకును ఈ మార్పు గావింపబడినది. యుద్ధానంతర సమస్యల పరిష్కారానికి ఒక దారి చూపవలెనను ఉద్దేశంతో స్టాలిను ఈ చర్య తీసికొనెననికూడ చెప్పవచ్చును. ఇకమీద రష్యాలోని ఒక్కొక్క రాజ్యానికి అన్ని దేశాలలో ప్రతినిధులుండుటవల్ల, ప్రపంచరాజ్యాలతో రష్యా సంబంధ బాంధవ్యముల వ్యాప్తి ఎన్నియోరెట్లు అధికమగును. స్టాలిను నాయకత్వము ఫలితంగ రష్యనులలో ఏర్పడిన ఆత్మవిశ్వాసమున కిది నిదర్శనమనియు, దీనితో సోవియటు ప్రభుత్వమువారు అనుసరించుచున్న ప్రత్యేక తత్వము పూర్తిగ అంతరించి పోయినదనియు చెప్పవచ్చును.

లండనుపత్రికల వ్యాఖ్యలు

రష్యా రాజ్యాంగనిర్మాణములో గావింపబడిన మార్పులను ఆమోదించుచు నేటి లండనుపత్రికలు వ్యాఖ్యానములు ప్రకటించినవి. ఈలినింగు న్యూస్ పత్రిక ఇట్లువ్రాసినది:— ఈ మార్పు రష్యాలో ఏర్పడిన ఆత్మవిశ్వాసమునకు ప్రబల నిదర్శనము. తన అధికారాలను ఇతరుల పరమొనర్చుటకు బలవంతుడు వెనుదీయడు. ఈ సూత్రము ననుసరించియే రష్యా ప్రవర్తించినది. స్వాతంత్ర్య రాజ్యములతో కూడిన బ్రిటిషు కామను వెల్తువారు రష్యాలోని ఈ మార్పుయొక్క పరిణామమును శ్రద్ధతో గమనించెదరు.

స్టార్ పత్రిక ఇట్లు వ్రాసినది:—ఘోరమగు సంగ్రామం ఒకవైపున జరుగుచున్నను రష్యాలో సుస్థిరమగు శాంతికి పునాదులు వేయుటకు స్టాలిను గారుస్థిరపునాదులు కొనుట వారి దూరదృష్టికి, రాజతంత్ర విశిష్టతకు గొప్ప నిదర్శనము. రష్యాలోచేరిన 16 రాజ్యాలు (మూడు బాల్టికు రాజ్యాలతో సహా) పూర్తి స్వాతంత్ర్యం అనుభవించగలవు. దేశోపద్రవ సమయములందు మాత్రము మాస్కో ప్రభుత్వం బహుశః జోక్యంకలుగజేసికొని వ్యవహారం జరుపును.

ఈ మార్పు గొప్పసాహసమును సూచించుచున్నను శాంతి సమస్యల పరిష్కారమునకు మార్గదర్శకముగ నుండును. బాల్టికు రాజ్యాలతో సహా అన్ని చిన్న స్వాతంత్ర్య రాజ్యాలకు యుద్ధానంతరం పూర్తి స్వాతంత్ర్యం ఇవ్వబడునని బ్రిటను అమెరికాలు వాగ్దాన మొసగియుండెను. ఇట్టి స్వాతంత్ర్యమే మూడు బాల్టికు రాజ్యాలకు రష్యా ఇచ్చినది.

మాస్కో, ఫిబ్రవరి 2:—

కర్జన్ లైనుకు పడమటగా వుండే నాలుగు జిల్లాలలోని తమ సోదరులతో రష్యా తిరిగి కలుపవానికి మార్షల్ స్టాలిన్ సహాయపడవలెనని కోరుతూ సుప్రీం సోవియట్ సమావేశంలో విదేశాంగ వ్యవహారముల చర్చలో యుక్రేను ప్రభుత్వ ప్రధాని ప్రసంగించెను.

విదేశాంగవ్యవహారములు సోవియట్ యూక్రేన్, సోవియట్ యూనియనులు కలసి చేరవంక, మరొకవంక యూక్రేన్ పక్షాన్న ప్రభుత్వములతోను సమాలోచన చేయబడవలెను.

రష్యాయుద్ధం

1-వ పేజీ తరువాయి

నేల బురదగాఉండి. ఆ కారణం చేత అక్కడ రష్యనుసేనల పురోగమనం మందగించినది. ప్లాంట్సీఅనే రైలుస్టేషను ఎస్టోనియా సరిహద్దుకు రెండుమైళ్ల దూరంలో ఉంది. ప్లాంట్సీకి 12 మైళ్ల దూరంలో రష్యనుసేనలు చేరియున్నవి. ఓరా అను పట్టణము ఎస్టోనియా సరిహద్దుకు ఒకమైలు దూరంలో నార్వాకు ఉత్తరంగా ఉంది.

బాటెస్కాయావద్ద పోరాటం

లూగాకు 20 మైళ్ల తూర్పుగానున్న బాటెస్కాయా అనేరైల్వేజంక్షనుయొక్క పరిసరప్రాంతాలలో ఇప్పుడు పోరాటం జరుగుచున్నది. బాటెస్కాయాను రష్యనుసేనలు ముట్టడించినవి. లెనిన్‌గ్రాదునుంచి రష్యనుసేనలు దండయాత్రలు జనవరి 14 తేదీని ప్రారంభించినవి. మూడువారాలు గడచినవి. నేటికి ఎస్టోనియారాజ్య సరిహద్దులకు రష్యనుసేనలు చేరుచున్నవి. ఈ సరిహద్దులవద్ద గత 2 సం॥ల లోను జర్మనులు బలమైన దుర్గములను నిర్మించుకొనిరి.

ప్రిపెటునదికన్నీ దెరెసేనాకున్నామధ్య తిరిగి పోరాటం ఎక్కువైనదనియు, నోవోగ్రాదు వాలింస్కు పడమరగానను, ప్రోపెట్రోస్కుకు నైరుతిగానను రష్యనులు పురోగమించుచున్నారనియు నేడు జర్మనుప్రభుత్వం ప్రకటించింది. 'చాలాతీవ్రపోరాటం జరిగిన పిమ్మట కింగసెప్ప అను పట్టణమును జర్మనులు విడిచిపెట్టిపోయిరనియు గోరిను నదిని రష్యనుసేన దాటెననియు జర్మను ప్రభుత్వం ప్రకటించింది.

రష్యనుసేన నార్వానదీతీరం చేరినది

రష్యనుసేన నార్వానదిని చేరినదని బర్లినునుంచి వార్తలు వచ్చుచున్నవి. దీనిని బట్టిచూడగా ఎస్టోనియా సరిహద్దులకు 6 మైళ్లదూరములో రష్యనుసేన లున్నవనిఅర్థమగుచున్నది.

దక్షిణరష్యాలో నీప్రోపెట్రోస్కునకు వైరుతిప్రాంతంలోకూడా జర్మనులు కొన్ని ప్రదేశాలను ఆక్రమించుకొన్నారని జర్మనులే ప్రకటించారు.

పోలెండులోని పోరాటం

ఉత్తరరష్యాలో గోరినునదిని రష్యనులు దాటటవల్ల రోవ్నోపట్టణము చుట్టున్నూ 8 మైళ్లదూరంలో రష్యనుసేన ముట్టడించియున్నది. రోవ్నోపట్టణమునకు ఆగ్నేయంగాను వాయవ్యంగాను ఇప్పుడు పోరాటము జరుగుచున్నదని ఒక జర్మనుసైనిక శాఖాధికారి చెప్పెను. రోవ్నోపట్టణం పోలెండు సరిహద్దులనుదాటి 30 మైళ్లదూరంలో పోలెండులో నున్నది.

రష్యారంగంలోని స్పెయిను పటాలములు

రష్యారంగంలో జర్మనులపక్షమున స్పెయినుసేన కొంతపోరాడు చున్నది. మొత్తం మూడువేలమంది స్పెయినుసైనికులు యీ యుద్ధరంగంలోనికి వచ్చారు. వీరిలో మూడోవంతు అనగా వేయిమంది గత 6 దినములలో లెనినుగ్రాదు రంగంలో హతులైనారు. స్పెయిను సోల్జర్లు అత్యాతురతతో పారిపోకూడా తమ ఉక్కుటోపీలను కూడా పారవైచి వెడలిపోవుచున్నారు.

పత్రికా సంపాదకులకు అభినందనములు

మదరాసు, ఫిబ్రవరి 3:—

మదరాసులో సండే అబ్జర్వరు పత్రికా సంపాదకులగు పి. బాలసుబ్రహ్మణ్య మదల్యారు, ప్రమరణకర్త యగు బకింగు హామ్సే సుగార్లపై సి. రాజగోపాలాచారిగారు పెట్టిన పరువునష్టం కేసు అపీలులో వారిద్దరు హైకోర్టువారిచే విడుదలచేయబడినందున వారి నభినందించుటకు మదల్యారు సంఘం వారు నిన్న సాయంకాలం సెంటుమేరీ హాలులో విందుచేసి అబ్దుల్ హమీదుఖాను గారి అధ్యక్షతను సభచేసిరి. ఎస్. ముత్తయ్య మదల్యారు, డి. శేషగిరిరావు, ఇంద్రాణి బాలసుబ్రహ్మణ్యం, యస్. గణేశను మున్నగువారు రుపన్యసించిరి.

బాలసుబ్రహ్మణ్యంగారు బరులు చెప్పుచు, హైకోర్టులో బ్రాహ్మణులే జడ్జిలుగానున్నా న్యాయం దొరుకనుందని రుజువయిందనిరి. ద్రవిడస్థానం స్థాపింపబడుటకు అందరు పాటుబడవలెనని కోరిరి.

పెరోలు విడుదల

తంజావూరు జిల్లానుండి యీ దినువడిటిన్యూసు నిన్నటి రోజున పెరోలుపై విడుదల చేయబడెను:—

కప్పగంతుల సుబ్బారావుగారు (క్రీకాకుళం), 15 రోజులు టి. బ్రహ్మానందరెడ్డి (పర్సానాపుపేట), యస్. రంగారెడ్డి ఎం. ఎల్. సి. (కర్నూలు), కె. కె. సుబ్బన్న గౌండను, లోకయ్యకెట్టిగార్లు 1 నెల; రహిమానుసాహెబుగారు 7 రోజులు.

H. P. P.

ప్రస్తుతం అవసరమైన దానికంటె యెక్కువ సరకు వుంచుకొనుట.....

సివిల్ సప్లయిల కంట్రోలర్ జనరల్‌గారు, నోటిపై చేసిన వస్తువులలో యేదయినా, ఒక కొనగోలుదారు, తనకు, తనకుటుంబమునకు మూడునెలలవరకు సరిపోవునంత ప్రమాణముకంటెగాని, ప్రత్యేకముగా అతని విషయములో అంతకంటె యెక్కువ కాలమునకు సరిపోవలెనని న్యాయముగా తలచినదానికంటెగాని, హెచ్చుగా వుంచుకొన్నయెడల అతడు దాచిపెట్టుటను, అధికలాభాలు పొందుటను నిషేధించు 1943 అర్డినెన్సు 7 వ శెక్షనుక్రింద నేరము చేసినవాడగుచున్నాడు.

జ్ఞాపక ముంచుకొనుడు:—"మీరు దాచిపెట్టకపోతే" యితరులకు సమృద్ధిగా వస్తువులు దొరకును.

జాగ్రతగా వుండండి



...కొంతమంది వర్తకులు **ఆఫ్‌గన్ స్నో** ఖాళీ బుడ్లను పోగుచేసి, వాటిని యేదోనాశిరకంస్నోతో నింపి **ఆఫ్‌గన్ స్నో** అని అమ్ముతున్నారు. ఈ అక్రమ అభ్యాసమునుండి మిమ్ము కాపాడుటకు సాధారణంగా గాజుబుడ్లను ప్రత్యేక కార్టన్సుతో ప్యాకుచేసి, యిప్పుడు నలుపు, తెలుపులో మా ఇ. ఎస్. పి. సీలు, బొమ్మలో చూపిన మాదిరి అంటించుచున్నాము. **ఆఫ్‌గన్ స్నో**ను కొనేటప్పుడు యీ సీలు, ప్యాకింగు కదల్చకుండా వున్నది లేనిదీ చూచి మరీకొనండి.

Manufactured by:
E. S. PATANWALA, BOMBAY.12.
SOLE AGENTS:
PATANWALA LTD.
BOMBAY. 3.



శ్రమచేయడానికి శక్తి లేనికాలం, శాంతంగా విశ్రాంతి తీసుకొన గోరే సమయం వస్తుందనే విషయం గుర్తించి, వివేకవంతుడు లేక వృద్ధాప్యానికి క్రమం తప్పకుండా ధనం చెలక వేస్తాడు. మంచి ప్రవర్తనగలవాడు చెయ్యదలచుకొన్నట్లయితే ఆశ్చర్యం కలిగించేటంతగా నిల్వచెయ్యగలడు. నెలలు గడచిన కొద్దీ, చెలగుతం పెరుగుతున్న కొద్దీ నిల్వచెయ్యడం విపరీతమయిన ఆనందాన్ని ఇస్తుంది.

మొదటి రూ. 500 నిల్వచేయడమే చాలా కష్టమని వారంటారు. ఆ తర్వాత, నిల్వచేసే అలవాటు తనను భాగ్యవంతుణ్ణిగా చేసుకోడానికి అలవాటుపడతాడు.

మీ ప్రయత్నాలకోసం నూటికి యాభైవంతులు ఎక్కువ ధనవంతులు కాకపోడానికి ఒక మార్గం వుంది. ప్రతి నెలా మీరు నిల్వచేసే ధనాన్ని పది రూపాయల నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్లు మీద పెట్టుబడి పెట్టండి. పన్నెండేళ్ల కాలంలో ప్రతి నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్టు కింద పూచీగా రూ. 15 లు అవుతుంది. మీ వృద్ధాప్యంకోసం నిల్వచేసుకొన్న ధనంమీద 50% ఉచిత బోనసు వస్తుంది.

నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్లను - అవసరమయితే - మొదటి మూడేళ్ల తర్వాత ఎప్పుడయినా రొక్కంగా మార్చుకోవచ్చు. ఈ సర్టిఫికెట్లపైన ఇన్‌కంటాక్సు లేదు. ప్రతి పెట్టుబడిదారున్నూ రూ. 5,000/- లకు మించకుండా ఈ సర్టిఫికెట్లను కొనవచ్చును.

లాభానికి భద్రతకు
మీరు నిల్వచేసిన ధనమంతా
నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్లమీద పెట్టుబడి పెట్టండి
నేడే ప్రారంభించండి!

రిజిస్ట్రేషన్-వెలివిగల ముందుజాగ్రత
అస్సాం, బెంగాల్, బీహార్, ఒరిస్సా, మద్రాసు రాష్ట్రాలలో నివసించేవారి సౌకర్యంకోసం, లక్నోలో యు. పి. పోస్టుమాస్టర్ జెనరల్ అధికారం క్రింద ఒక సెంట్రల్ రిజిస్ట్రేషన్ ఆఫీసు తెరవబడ్డది. దీనిలో, డిపాజిట్ సేవింగ్స్ సర్టిఫికెట్లు, పోస్టాఫీస్ క్యాష్ సర్టిఫికెట్లు, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్లు కలవారు తమ సర్టిఫికెట్లను ఉచితంగా రిజిస్టరు చేయించుకోవచ్చు. ఇందువల్ల, ఒకవేళ సర్టిఫికెట్లు పోయినా, నాశనం చేయబడినా, తమ హక్కును సులభంగా నిరూపించుకోవచ్చు. పూర్తి వివరాలు మీ ఊరి పోస్టాఫీసులో తెలుసుకొనండి.

నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్లను సేవింగ్స్ బ్యాంక్ వున్న ఏ పోస్టాఫీసులోనైనా కొనవచ్చు.

CPU 415

'రాష్ట్రవార్తలు'

మా విలేఖరుల వద్దనుండి

అంగలకుదురు

ఫిబ్రవరి 2: కో ఆపరేటివ్ స్టోర్సు వార్షికోత్సవం తేనాలి రివిన్యూ డివిజనల్ ఆఫీసరు జనాబ్ యం. రహింతుల్లాసాహెబ్‌గారి అధ్యక్షతను నిన్న జరిగింది. స్టోర్సు అధ్యక్షులు అలపర్తి శ్రీరాములుగారు అధ్యక్షులకునూ, సభికులకునూ వందనము లర్పించిరి.

గుంటూరు

ఫిబ్రవరి 2: మొన్న సాయంత్రం హిందూ కళాశాల విద్యార్థి సంఘంవారు సమావేశమై జాతీయవిద్యార్థి సంఘమును నిషేధించిన, మద్యపాన నిషేధ చట్టమును రద్దుచేసిన మద్రాస్ ప్రభుత్వచర్యను, శ్రీమతి సరోజనీ నాయుడుగారిపై 'ఆంక్ష' విధించిన ఇండియా ప్రభుత్వచర్యను ఖండించుచూ తీర్మానములు చేసిరి.

తెనాలి

ఫిబ్రవరి 1: ఇచట పురపాలక సంఘ కార్యాలయంలో డిప్యూటీ కలెక్టర్‌గారి అధ్యక్షతను జరిగినసభలో మద్రాస్ స్త్రీ సదన్ సూపరింటెండెంటు శ్రీమతి పి. వి. లక్ష్మీదేవిగారు బ్రాడెల్సు ఆర్టు అమలు బరుపుట, స్త్రీల అభివృద్ధి మున్నగు విషయములపై ఉపన్యసించిరి. యం. రహింతుల్లాగారి అధ్యక్షతను విజిలెన్స్ కమిటీ ఒకటి ఏర్పాటు చేయబడింది. పురపాలక సంఘాధ్యక్షులు అబ్దుల్ వహాబ్ సాహెబుగారు కార్యదర్శిగా ఎన్నుకోబడిరి.

బెజవాడ

ఫిబ్రవరి 1: ఇచట మునిసిపల్ ఇంజనీరుగావున్న కె. సుబ్బారావుగార్ని బళ్లారికి ట్రాన్స్‌ఫర్ చేసినందున వారికిచటనుంచి బళ్లారి సందర్భంలో చుండూరు వెంకటరెడ్డిగారొక అల్పాహార విందునొసగిరి. బెజవాడ అభివృద్ధికి వీరు ఎంతో తోడ్పడినారు.

రాయబహదూర్ ఆలపాటి కుటుంబరావుగారు వీరికిన్ని, స్థానిక ఇంపీరియల్ బాంకు ఏజెంటు ట్రాన్స్‌ఫర్ అగుటవలన వారికిన్ని ఒక లేనీకి విందొసగిరి.

రాజమహేంద్రవరం

ఫిబ్రవరి 1: గవర్నమెంటు ఆర్ట్సు కాలేజివారిచే ఏర్పాటుచేయబడిన ఆటల పందెములు నిన్నటితో ముగిసినవి. హాకీ ఆటలలో అనంతపురం కాలేజీ జట్టూ, ఫుట్‌బాల్ పోటీలో కాకినాడ పి. ఆర్. కాలేజీ జట్టున్నూ గెల్చెను.

గజవల్లి నరసింగరావు మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్సు నిన్న ప్రారంభమైనవి.

కాకినాడ

జనవరి 31: గత ఆదివారంరోజున స్థానిక కళాశాలభవనంలో విజ్ఞానమండలి ద్వితీయ వార్షికోత్సవం జరిగింది. దేవులపల్లి కృష్ణశాస్త్రిగారు అధ్యక్షత వహించారు. కార్యదర్శి భద్రరాజు భద్రరాజుగారు మండలి గతి ఏడాదిచేసిన పనుల నివేదికను చదివారు. "నవ్యజ్యోతి" అనే వ్రాత పత్రికను నిర్వహించిందని తెలిపినారు.

వెంకటగిరిలో గవర్నరు

వెంకటగిరి, ఫిబ్రవరి 2:—

మద్రాసు గవర్నరు సర్ ఆర్థర్ హోప్‌గారు నిన్న రాత్రి బహిరంగసభలో పురవస్త్రనిస్తూ యుద్ధనిధికి వెంకటగిరిరాజాగారు ఇచ్చినదలో రూ. 130000 ఇచ్చినందుకు ప్రశంసించారు. సభలోజున రాజాగారు రూ. 20000, మహారాజ కుమార్‌గారు రూ. 7000 ఇచ్చినందుకుపుణ్యాభిమందనాలు తెలిపారు. ఆహారపరిస్థితినిగూర్చి మాట్లాడుతూ లోటు ప్రాంతాలవారు, మిగులు ప్రాంతాలవారు సమంగా కష్టసుఖాలనుభవించాలనీ, దీన్ని అఖిలభారత సమస్యగా పరిగణించాలనీ, చెప్పారు. శ్రీ జి. రాజేంద్రరావునాయుడుగారు గవర్నరుగారి ఉపన్యాసాన్ని తెలుగులో చెప్పారు. శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారు అభినందనాలు చెప్పారు.

కర్నూలు జిల్లాలో ధాన్యంధరల నిర్ణయం

జిల్లాకలెక్టరు ప్రకటన

కర్నూలు, ఫిబ్రవరి 1:—

భారతదేశమంతటా కేంద్రప్రభుత్వం వారు సమాన గరిష్టప్రమాణ ధరలు నిర్ణయించవలసియున్నందున, శివమనుగుణముగ మద్రాసు ప్రభుత్వమువారు ఆ యా జిల్లాలలో ప్రధానమైన ఆహారధాన్యముల బహిరంగవ్యాపార ప్రదేశాలను ఇప్పుడున్న ధరలను నిర్ణయించవలసిందని ఆయా జిల్లాకలెక్టర్లకు వ్రాసిరి. అందుమీదట కర్నూలుజిల్లా కలెక్టరు తమ జిల్లాలో కర్నూలు, నంద్యాల, పత్తికొండ కంబం ప్రాంతాలు బహిరంగవ్యాపారప్రదేశాలుగ నిర్ణయించి జొన్నలధర రూ. 7/- వరకునూ, రాగులధర రూ. 7½/- వరకును యుండునని ప్రకటించిరి.

పశువుల గ్రాసంకొరకు కృష్ణా రైతుల ఇబ్బందులు

ప్రభుత్వానికి జిల్లా రైతుసంఘ కార్యవర్గం విజ్ఞప్తి

పామర్రు, ఫిబ్రవరి 1:—

కృష్ణాజిల్లా రైతు సంఘం కార్యవర్గం 30 వ తేదీన ఇచట కామినేని వెంకటప్పయ్యగారి అధ్యక్షతను సమావేశమై రైతుల నెదుర్కొను సమస్యల చర్చించిరి.

ఈ జిల్లా మొదటినుంచీ పులవలకు వృద్ధి యగోదావరి జిల్లాలమీదా నైజాం మీదా ఆధారపడి వుంటున్నది. ఈ సంవత్సరం నైజాంప్రభుత్వం, గోదావరిజిల్లాల కలెక్టరులు ఆయాప్రాంతములనుంచి పులవల ఎగుమతినిని నిషేధించినారు. పశువులగ్రాసంకొరకు రైతులు అవస్థల పాలగుచున్నారు. కనుక మద్రాస్ ప్రభుత్వంవారు ఆయా అధికారులతో సంప్రదించి ఆ ఉత్తరువులు సవరింపబడునట్లు చూడవలసిందని కోరుచూ తీర్మానించారు.

ఘంటశాల, కొడాలి, తాడేపల్లిగూడెం గ్రామాలలో ఇంతవరకూ మెరకకింద వున్న సుమారు 4000 ఘూమి ప్రస్తుతం కృష్ణా ఈస్టుబాంక్ కాలవక్రింద సాగు అవుతున్నది. అట్లుగాక పేరుగా మరొక బ్రాంచికాలువద్వారా నీటినప్పయి చేయించవలసిందని ఆ ప్రాంత రైతులు కోరియున్నారు. అధికాహారోత్పత్తి కార్యక్రమమున కీ మార్పు తోడ్పడునుగా నని ప్రభుత్వంవారిందు విషయమై వెంటనే చర్య తీసుకోవలసిందని కోరుచూ మరొక తీర్మానం గావింపబడినది.

రైతులకు సరిపడ్డ కిరసనాయిలు లభించుటలేదు. ఇంజన్లలో దీపాలులేక బాధపడుచున్నారు. రోడ్లపై నడుచు బండ్లకు దీపాలు లేవని పోలీసువారు రైతులపై కేసులు పెడ్తున్నారు. రైతులకు సరిపడ్డ కిరసనాయిలు సప్లయి చేయించవలసిందనీ ఇంతవరకూ రైతులపై మోపబడిన కేసులను ఉపసంహరించుకోవలసిందనీ మరో తీర్మానంలో కోరినారు.

ప్రాథమిక రైతుసంఘ సభ్యులను చేర్పించు గడువు ఫిబ్రవరి ఆఖరువరకూ పొడిగించారు. జాతీయవిద్యార్థి యువజనసంఘముల నిషేధించిన ప్రభుత్వచర్యను నిరసించారు.

తెనాలిలో కట్టెలడిపో స్థాపన

ఫిబ్రవరి 1: తెనాలి క్రొత్తపేటలో నిన్నటిరోజున కో ఆపరేటివ్ స్టోర్సువారి యాజమాన్యమున కట్టెల డిపో స్థాపింపబడినది. మునిసిపల్ కౌన్సిలర్ గారగు శ్రీనీలం రాఘవయ్యనాయుడుగారు ప్రారంభోత్సవమును జరిపిరి. అవుటపల్లి రామచంద్రరావుగారు సభకు అధ్యక్షత వహించారు. సహకార శిరోమణి కొమ్మూరు కాశీవిశ్వనాథం శ్రేష్ఠి, స్టోర్సు మేనేజరు కృష్ణమూర్తిగార్లు కట్టెలడిపో ఆవశ్యకతనునురించి మాట్లాడుచు తెనాలిలో ముఖ్య ప్రదేశములలో మరి మూడు డిపోలు స్థాపిస్తామని చెప్పారు.

మహాభాష్యం సుబ్బారాయుడు గారి మరణం

తుని, ఫిబ్రవరి 1: శ్రీమహాభాష్యం సుబ్బారాయుడు గారు మూడురోజుల క్రిందట, తీవ్రమయిన ఊబ్బసబాధచేత దివంగతులయిరి. వీరు 1891 సం॥లో జన్మించి, విజయనగరం మహారాజావారి కాలేజీలో బి. యు. పరీక్ష ప్యాసు అయిరి. శ్రీకాకుళం, బందరు, విజయనగరం కాలేజి హైస్కూళ్లలో సహాయోపాధ్యాయుడుగా పనిచేసిరి. యీ పట్టణంలో శ్రీ రాజావారి ఉన్నత పాఠశాలలో 1921 వత్సరము మొదలు యింతవరకూ గణితోపాధ్యాయుడుగా పనిచేసిరి.

రాయలసీమ క్షామ బాధితులకు సహాయం

దేశభక్తుడు గుడ్డల పంపకంజరుపుచున్నారు

చౌకధాన్యం డిపోల నెలకొల్ప ప్రయత్నము

ధర్మవరము, జనవరి 31:

శ్రీయుత దేశభక్త కొండా వెంకటప్పయ్యపంతులుగారు ఇటీవల కొంచెం మనస్వస్థులుగా నుండిరి. కాని ఇపుడు తిరిగి స్వస్థులుగా నున్నారు. ఎట్టి యాందోళనకు అవకాశములేదు.

అనంతపురముజిల్లా ఆంధ్రమహాసభ శాఖాధ్యక్షుడు శ్రీ రావ్ సాహేబ్ దొంతి భీమయ్యగారు శ్రీ పంతులుగారి బసకువచ్చి ఆంధ్రమహాసభవారు పంపిన 3500 రూ. తో రొద్దం కేంద్రమున చౌకధాన్యము కొట్టు నేర్పాటు చేయుటనుగూర్చి చర్చించిరి. ఇండియన్ ఎక్స్‌ప్రెస్సునిధినుండి వచ్చిన పైకముతోను, పై ఆంధ్రమహాసభవారంపిన పైకముతోను, ఇంకను ఇతరులవద్ద సమకూర్చు పైకముతోను రొద్దం (పెనుగొండతాలూకా) నురూరు (అనంతపురం తాలూకా) చౌకధాన్యపు డిపోలు స్థాపించు యత్నములు జరుగుచున్నవి.

బొంబయి రాయలసీమ క్షామనివారణ నిధిపరముగా లెండవతూరి 8 దినములక్రింద బట్టలు పంపబడినవి.

ఆయా కేంద్రములకు పంపబడిన వస్త్రములను వెంటనే అగ్రహారపు వారికి పంచిపెట్టవలెననియు పంచిపెట్టిన వివరములు తెల్పవలె ననియు శ్రీ పంతులుగారు ఈ బట్టలు పంపబడిన వారికి వ్రాసినారు. ఇంతకు ముందు పంపబడిన పెట్టలకే యీతూరి పంపబడినవి.

జనవరిమాస నూతన గుజరాత్ నిధినుండి రాయలసీమలో చౌకధాన్యమును ఇచ్చుటకై కుంటముద్ది, తాడిమర్రి, ఓబిలాపురము కేంద్రములలో నేర్పరచిన కొట్లలో 1-0-0 రూపాయకు 7 శేర్లవంతున 12 దినముల నుండి జొన్నలు పట్టలప్రకారము బీదలకు అమ్మబడుచున్నవి.

ఈ వారములో కనుముక్కల కేంద్రములో శ్రీ రాప్తాటి సుబ్బదాసు, బొజ్జమ్మ, రామకృష్ణనుగారు, 103 చీరలు, 82 పంచెలు, 62 పిల్లలచొక్కాలు నేమద్దలి కేంద్రములో 88 చీరెలు, 82 పంచలు, 66 చొక్కాలు, శ్రీ నిరిరాజు వెంకట్రామప్పయ్యపైవారుచు, పంచిపెట్టిరి. ఈయూరిలో ఆదిమాంధ్రపాఠశాలలోని బాలురకు 70 చొక్కాలు పంచిపెట్టబడినవి.

మునిసిపలు, పంచాయతీ ఉద్యోగులకు

కరువు అలవెన్సులు

మదరాసు, ఫిబ్రవరి 3:—

జిల్లాబోర్డులు, మునిసిపలు సంఘములందు పనిచేయుచున్న నౌఖరులకు నెలకు రూ 4 లకు మించకుండా కరువుబత్యాలు యివ్వవలెనని 1-11-43 తేదీన ప్రభుత్వంవారు ఉత్తరువు చేసియుండిరి. జిల్లాబోర్డులు, మునిసిపాలిటీలు, పంచాయతీ బోర్డులందున్న ఉద్యోగులందరికిసూడా డిసెంబరు 1 వ తేదీ నుండి, ప్రభుత్వోద్యోగుల కిస్తున్న రేటునే కరువు అలవెన్సులు యివ్వవలెనని ప్రభుత్వం వారు కరువు ఉత్తరువుచేసిరి.

8-వ రైతు ప్రదర్శనము

రైతు మహాసభలు

మహాశివరాత్రికి ఫిబ్రవరి 22, 23, 24 తేదీలలో గోవాడ (తెనాలి తాలూకాలో) జరుగుతవి. గుంటూరు సీమ రైతుసంఘం స్థాపించి 10 సంవత్సరాలు పూర్తి అయింది. ఈజేడు ప్రత్యేక ఏర్పాట్లు ప్రత్యేక ఆకర్షణలతో రైతు మాటలు, రైతు పాటలు, రైతు హరికథలు, రైతు బుర్రకథలు, రైతు నాటకాలతో రైతుల పండుగ జరుగుతుంది.

ఎక్కువ పాలిచ్చు ఆవులకు 11రూ, 10, 25, 15 నాలుగురకాల బహుమతులు. వ్యవసాయం చేయుటలో నిపుణత చూపుటకై ఇండికప్పులు గాక రు. 25, 20, 10 మూడు బహుమతులు. రొట్టెలోని రకమ పదార్థములన్నిటిని తాగా పేపిన రైతులకు, యింకా పలురకముల రు. 1,500 విలువగల నూరుబహుమతులు.

రైతు సోదరులందరు ఈ వుద్యమములో పాల్గొనగోరుచున్నాము.

పూర్తి వివరములకు:—

ఆహ్వాన సంఘము,
గోవాడ (తెనాలి తాలూకా.)

ఇండియా టీ విజయపథము

అద్భుతమైన అభివృద్ధి

ఇండియా టీ మొదటిసారి 1880లో ఉత్పత్తి చేయబడినది. అప్పటినుంచీ ఇండియాలో దాని ఉత్పత్తి వ్యాపార పద్ధతిమీద అతి వేగంగా విస్తారంగా సాగింది. అందువల్లనే ఇండియా నేడు, ప్రతి సంవత్సరం 500 మిలియన్ల పౌనులకక్కువగా ఉత్పత్తిచెయ్యగలుగుతున్నది. ఈ సంగతి మీ మిత్రులకు చెప్పి వారిని ఇండియా టీ త్రాగమని కోరండి. ప్రపంచంలో ఇంతకన్నా ఉత్తమపానీయం లేదు.

500 మిలియన్ల పౌనులు



మీరు ఈ ప్రకటనను కత్తిరించి దీనితోకూడా మీపేరు, చిరునామా బిడి అక్షరాలతో వ్రాసి కమీషనర్ ఫార్ ఇండియా, ఇండియన్ టీ మార్కెట్ ఎక్స్‌పాన్షన్ బోర్డు, పోస్టుబాక్సు నంబరు 2172, కలకత్తాకు పంపితే "ఇండియా టీ విజయపథము" అనే పేరుగల చిన్న సచిత్ర పుస్తకం పంపుతారు. ఆ పుస్తకం చదివితే, ఇండియా టీ క్రమాభివృద్ధి పొంత గొప్ప చేసిన పరిశ్రమ, పానీయము అయిన కథ తెలుస్తుంది.

ఇండియా టీ

ప్రపంచ ప్రముఖ పానీయము

ఇండియన్ టీ మార్కెట్ ఎక్స్‌పాన్షన్ బోర్డువారిచే ప్రకటింపబడినది

IK 187

ఇండియన్ తేయాకులలో శ్రేష్ఠమైనది



ఉత్తేజకరమైనది
నేదదీర్చును
జా కూజ, తెల్లని లేబిల్ అండ్ టీ గరల్

LTK 338

నాణ్యమే యెప్పుడు గణింపదగినది



టోష్ టీ

A. TOSH & SONS CALCUTTA

ఉచితం! ఉచితం!! ఉచితం!!!



అమెరికన్ రివాల్వర్ రూపంలో మాదిరిగా ఆరుగుర్ల ఆటలో మెటిక్ రివాల్వర్లు యిక్కడ తయారుచేయబడుచున్నవి. ఈ పిస్టలు జనపు పొడవు 15 అంగుళాలు. 10" పొడవు. రాళ్లు, పక్షులకు తిప్పుకొనుటకు కలిగించును. దీనితోపాటు శ్రేష్ఠమైనకర్ర, ఆముదం, 25 గుండ్లు, 8 గుండ్ల న్యూట్లు, రెండు బొంబాయి ఫ్యామను న్యూట్లు ఉంగరాలు, ఒక రంగుల పుస్తకం కలిగి వుంటవి, వివరములు ఉచితముగా పంపబడును. మాత్రికి 15 ఆణాల స్టాంపులు పంపుడు.

Sole Agents: 5(2-56)
AMERICAN PISTOL CO.,
(A. P.) HALQA No. 22. AMRITSAR. (Pb.)



ఇపు డిక యెంతో కాలం పట్టదు

మీ టేబుల్ మీద మీ ప్రియమైన బిస్కట్లను చూచుటకు యిపు డిక యెంతోకాలం పట్టదని మా తలంపు. యుద్ధకృషి, ఓర్పు—యీ రెంటికి తగిన ప్రతిఫలము లభింపకపోరు—యుద్ధము గతించి బానికిబతులు కాంతి, మీరు యిదివరకు బాగా వాడియుండి మీకు నచ్చిన బిస్కట్లు కేవలం బిస్కట్లు లభింపగలవు.

అతని అవసరాలు ముందుగా చూడాలి

బ్రిటానియా బిస్కట్లు

బ్రిటానియా బిస్కట్ కంపెనీ లిమిటెడ్. కలకత్తా-ఢిల్లీ-బొంబాయి.

గుమాస్తాలు, స్టోరుకీపర్ల ఉద్యోగములు

ఆవడి, విశాఖపట్టణములందు, ఇంజనీర్ స్టోర్సు డిపోలలో దిగువ తెలిపిన గ్రేడుల జీతములపై తాత్కాలిక ఉద్యోగములందు పనిచేయుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

	జీతములు కనిష్టము	గరిష్టము
యెలెక్ట్రికల్ మరియు మెకానికల్ సూపరింటెండెంటులు	రు. 90/-	రు. 250/-
ఫర్నీచరు, స్టోరుల సూపర్ వైజర్లు	,, 60/-	,, 175/-
స్టోర్ కీపర్లు అప్పర్ డివిజన్	,, 70/-	,, 120/-
,, లోయర్ డివిజన్	,, 45/-	,, 85/-
గుమాస్తాలు అప్పర్ డివిజన్	,, 95/-	,, 300/-
,, లోయర్ డివిజన్	,, 45/-	,, 100/-

పైన తెలిపిన జీతములేట్లు యింక్రిమెంట్లు కలిగినవి కావు. ఉద్యోగములపై ఫించనులు లేవు. వ్యక్తుల జీతములు యోగ్యతల ననుసరించి పైన తెలిపినట్లే పరిమితిలో నిర్ణయింపబడి, వారివారి శక్తిసామర్థ్యములనుబట్టి దరిమిలా అప్పుడప్పుడు హెచ్చింపబడును.

అంగీకరింపబడిన అభ్యర్థులు మొదట మూడువారములకు మించని ట్రెయినింగు కొరకు, బొంబాయియేరియాలో ఒక సుస్థాపితమగు డిపోకు పంపబడుదురు. తరువాత వారు రిక్రూటుకాబడిన స్థలములనుబట్టి ఆవడిలోగాని, విశాఖపట్టణములోగాని యింజనీర్ స్టోర్సుడిపోలలో ఉద్యోగము లొసంగబడుదురు.

అభ్యర్థులు తమ దరఖాస్తులను, యోగ్యతాపత్రముల నకళ్లతో స్వదస్తూరిలో మొదట దిగువ అడ్రసుకు పంపవలెను.

S. O. R. E. II (LIAISON) MADRAS
Parry's Old Buildings, 1 Line Beach, Madras.

గడువు దరఖాస్తులు 1944 ఫిబ్రవరి 14 వ తేదీకి మించకుండ పంపవలెను.

అట్టి దరఖాస్తులనుండి సెలెక్షను చేయబడి, అభ్యర్థులు మద్రాసులోగాని, విశాఖపట్టణములోగాని ఒక నిర్ణీతమగు తేదీన సందర్శనమునకు పిలువబడుదురు.

అభ్యర్థులు, తమ దరఖాస్తుచేసిన ఉద్యోగము పేరు, దిగువ వివరములను తెలియపరచవలెను.

(ఎ) పేరు, అడ్రసు.
(బి) వయస్సు.
(సి) విద్యాతదితర యోగ్యతలు.

1. యెలెక్ట్రికల్ మరియు మెకానికల్ యింజనీరింగు సూపరింటెండెంటుల ఉద్యోగములకు, అభ్యర్థులు, స్వయముగా వర్కుషాపు అనుభవము కలిగియుండి, యెలెక్ట్రికల్ మరియు మెకానికల్ స్టోరులను గుర్తుపట్ట జాలియుండవలెను. ఇంజనీరింగులో యూనివర్సిటీ డిగ్రీ పొందియుండుట మంచిది. అయితే విధిగా డిగ్రీని పొందియుండవలసిన అవసరము లేదు.
2. ఫర్నీచరు, స్టోరుల సూపర్ వైజరులు, స్టోర్ కీపర్లు, గుమాస్తాల ఉద్యోగములకు, ఎస్. ఎస్. ఎల్. సి. యోగ్యతగాని, లేదా దానికి సమానమైన స్వానుభవము గాని కలిగియుండవలెను.

(డి) లోగడ అనుభవము.

(యి) ప్రస్తుతపు ఉద్యోగము: గవర్నమెంటులోగాని, యుద్ధకృషి చేయుచున్న సంస్థలో గాని యిదివరకే పనిచేయుచున్నయెడల, పైన తెలిపిన యుద్యోగములలో ఒక దానికి దరఖాస్తుచేయుటకు అనుమతిని యొసంగుచు ప్రాసిన ప్రస్తుతపు యజమానినుండి ఒరిజినల్ ఉత్తరము.

C. C. R REYNOLDS, MAJOR I. E.
S. O. R. E. II (L) Madras.

కట్టెల రేషనింగు

కొంత గడువ తేదీ ప్రారంభమగును

మదరాసు, ఫిబ్రవరి 3:—

సివిలు సప్లయిసు కమిషనరు యిట్లు ప్రకటించుచున్నారు:—

కట్టెల రేషనింగు సగం పరిమితిపరచిన ఫిబ్రవరి 14 వ తేదీని ప్రారంభించి, తరువాత కొన్ని వారాలలో పూర్తి రేషను లిచ్చుటకు, సరకు తగినంత నిలవచేసుకొనవలసియున్నది. సగం రేషనింగు ప్రారంభించులోపునైనా కట్టెలు కొంచెంకూడా దొరకక ప్రజలకు చాల కష్టంగా నుంది. కనుక ఫిబ్రవరి 6 వ తేదీనుండి 13 లోగా ఏకో తాత్కాలిక యేర్పాటుచేయుటకు నిశ్చయించబడినది. ఈ వారాంతంలోగా కట్టెల రేషనింగు కార్డులు అందరికి అందజేయబడును. ఆ తరువాత 6, 7, 8 తేదీలలో చిల్లరదుకాణదారులు తమవద్ద రిజిస్టరయిన కార్డులు గలవారికి వారానికి ¼ గుండు, ½ గుండు చొప్పున యిత్తురు. దుకాణదారులకు సరకు 5, 6, 7 తేదీలందు అందజేయబడును.

ఫిబ్రవరి 14 నుండి, కార్డులలో పేర్కొనబడిన మొత్తంలో సగం మొత్తం యిచ్చుట ప్రారంభమగును- ఇది చాల తక్కువే అయినా, యింతకు మించి యిచ్చుటకు వీలులేకపోయింది కనుక, ప్రజలు అధికారుల యిబ్బందులను గుర్తించి సర్దుబాటు చేసుకోవలెనని ప్రభుత్వం వారు కోరుచున్నారు. దినదినం నగరానికి వస్తున్న సరకు ఎంతో యెక్కువకాదు. కాని ఒకేసారి వెంటనే రేషనింగు ప్రారంభించుటకు వీలులేకున్నది.

3, 6 రేషనింగు సర్కిల్సులో నున్న దుకాణాలందు ఫిబ్రవరి 6 వ తేదీన, 1, 4, సర్కిల్సు చింతాద్రిపేటలో 11 దుకాణములందు 7 నే, 2, 5, 7 సర్కిల్సులో 8 వ తేదీన పంపకం ప్రారంభించబడెను.

రేషనింగుకార్డులు పంచిపెట్టుట నిన్నటి నుండి ప్రారంభించబడును.

పిఠాపురం యువరాజాగారు

ఎ. ఆర్. పి నుండి రాజీనామా నొసంగిరి

పిఠాపురం యువరాజాగారు యిట్లు వ్రాయుచున్నారు:—

ప్రభుత్వంవారి వైఖరి నాకు నచ్చనందున మదరాసు ఎ. ఆర్. పి. సర్వీసునుండి రాజీనామా నిచ్చితిని. ప్రజల సహకారం కావాలని పెద్దగా చెప్పుచుంటారేగాని అధికారులు నావంటి వారచట నుండుట కష్టపెట్టుచుండరు. బ్రిటిషు పరిపాలనా యంత్రములో చాల కాలం పనిచేసిన వాడనగుటచే, యీచర్య నా కంతగా ఆశ్చర్యం కలిగించలేదు. తాము పాలకులమని మనం సేవకులమని వారు మరిచి పోజాలరు.

మదరాసు నివాసులగు భూస్వాములు

మదరాసు రేషనింగు ఆర్డరునకు సవరణ నియమాలను యీవారం గజిటులో ప్రభుత్వంవారు ప్రకటించిరి.

మదరాసు నగరంలో పొలములుండి, రేషను వస్తువు పండించుకొనుచుండిన ఆసాములు ఆపంట కోయుట, వెలుపలకు రవాణా చేయుట అంతయు మదరాసు రేషనింగు ఆఫీసరు ఉత్తరువుప్రకారం జరుపవలెను. ఉత్తరువులేనిది సరకు ఎగుమతిచేయరాదు- ఆఫీసరు తెలిపేమార్గంలోనే రవాణా చేయవలెను. పాలేరులకు ధాన్యం కూలిగ యిచ్చినచో ఎవరికెంతయిచ్చేరో తెలుపాలి

మదరాసులో నివాసమున్నవారికి వెలుపల చేరువలో పొలములుండి రేషను వస్తువులు పండించుకొనుచున్న వారు తమ కుటుంబానికి సాలీనా సరిపోవునంత సరకు, (2) పాలేరులకు కూలి యిచ్చు సరకు (2) విత్తనాలకు కావలసిన సరకు తెప్పించుకొనుటకు అనుమతించబడును. నగరంలోనే పొలాలున్నవారు అదేమాదిరి సరకు ఉంచుకొనుటకు అనుమతించబడుదురు. పొలాలు బయటనున్నచో అచటి తాకిదారులు సూచన అనుమతి పత్రములివ్వవచ్చును.

ఇద్దరు పోలీసులకు జరిమానా

పాలవాని కొట్టిన నేర,

ఎగ్మూరు నివాసియైన నారాయణస్వామి నాయుడు అను పాలవానిని ముసుస్వామి నాయుడు, రామానుజం అను పోలీసుబంట్రోతులు గాయాలు కలిగేటట్లు కొట్టినవనేర మునకై మూడో రాజధాని మేజిస్ట్రేటు శ్రీ ఏ. జయరామనాయుడుగారు వారికి బి. పి. సి. 323 సెక్షనుక్రింద యీ దినం రెండు రూ 50 జరిమానా దానిని చెల్లించక పోతే 2 నెలల కఠినశిక్ష విధించిరి. ఎగ్మూరు పోలీసుస్టేషను కొట్టిలో నుండి తన ఆప్తుని విడిపించుకొనేందుకు తానక్కడికి వెళ్లగా ముద్దాయిలు తన్ని కొట్టిరని ఫిర్యాది తన ఫిర్యాదులో తెలిపెను. వసూలయ్యే జరిమానా మొత్తంలో రూ 20 ఫిర్యాదికి యివ్వటకు మేజిస్ట్రేటు ఉత్తరవుచేసెను.

రేషనింగువల్ల లాభములు

కిర్కుబీగారి వివరణము

కటకము, ఫిబ్రవరి 2:—

ఇండియా ప్రభుత్వ రేషనింగు సలహాదారుడగు కిర్కుబీ గారు నిన్న కటకమునకు వచ్చిరి. నేటి ఉదయము సెక్రటేరియటులో పత్రికా ప్రతినిధుల సభయందువన్య సించిన వారిట్లు చెప్పిరి:—

ఆహారపదార్థముల కంట్రోలు, రేషనింగు ప్రతిరాష్ట్రములయొక్కయు, భారతదేశము నందలి ప్రతివ్యక్తియొక్క సద్భావ సహకారములపై ఆధారపడియుండును. ఇందు ప్రభుత్వము గృహయజమానివంటిది. రాష్ట్రములు కుటుంబమునందలి యితరులు వంటివారు. మొత్తం ప్రజల క్షేమమునకు గాను పట్టణ ప్రాంతములందును, పారిశ్రామిక ప్రాంతములయందును యేదో ఒక విధమైన ఆహారపదార్థముల రేషనింగు, కంట్రోలు అత్యావశ్యకమని కేంద్ర ప్రభుత్వము వారు నిర్ణయము గావించిరి. ఇందుకుగాను, ధాన్యము మిగులుగానున్న ప్రాంతముల యందును, తక్కువగా నున్న ప్రాంతముల యందును రేషనింగు ప్రవేశపెట్టుట అవసరము ధాన్యం అదనంగా నున్న రాష్ట్రములను ధాన్యపుకొరతగలవని పిలువవచ్చును ఆకొరతగలవుండి లోటు రాష్ట్రప్రజల తిండికి గాను ఆహారపదార్థములను సరఫరాచేయు అవసరము కావచ్చును. కార్డుల మూలకముగా రేషనింగు జరుగుచున్న పట్టణము లిప్పుడు 50 కి మించియున్నవి. ఇండియా ప్రభుత్వ నిర్ణయానుసారము, ఒకలక్ష, అంతకంటె యెక్కువ జనాభాగల పట్టణము లన్నిటికిని రేషనింగును విస్తరింపజేయు అవసరము కావచ్చును. కొంతకాలము రేషనింగు అమలుచేసిన తరువాత భారత దేశమునకు అపరిమితమైన లాభము కలుగును. అదియే దనగా, ప్రజలు తమపౌర సత్వభాగ్యతలను యిప్పటికంటె యెక్కువగా గుర్తెరింగెదరు. సరియైన లెక్కలు తెలియును."

వీరోరునందలి కొన్ని బొగ్గుగనులను చూచుటకు కిర్కుబీగారు నేటిరాత్రి కటకమునుండి వెళ్లుచున్నారు.

బరంపురం జెయిలులో లాఠీఛార్జి

కలెక్టరు ప్రకటన

బరంపురం, జనవరి 31:

గంజాముజిల్లా కలెక్టరుగారి కిందిప్రకటన చేస్తున్నారు:—

స్వాతంత్ర్య దినోత్సవంనాడు బరంపురం జెయిలులోని సెక్యూరిటీ ఖైదీలు సభ జరిపారు. కాంగ్రెసు పతాకం ఎగురవేశారు. ఉదయం 9 మొదలు మధ్యా 2 గం. వారాకొలెయిలు అధికారులు జాయింటు మేజిస్ట్రేటు పతాకాన్ని తీసివేయవలసిందిగా కోరారు. దానిని వారు నిరాకరించి నందువల్ల పోలీసులను రప్పించవలసి వచ్చింది. బలవంతంగా జెండాను ఊడదీయవలసి వచ్చింది. మధ్యాహ్నం 2, 4½ గంటల మధ్య లాఠీఛార్జి ఒకసారి 8 క్షణములు మరొకసారి 5 క్షణములు జరిపి తీరాల్సి వచ్చింది. 44 మందికి గాయాలు తగిలాయి అందు 18 మందికి తీవ్రంగా తగిలాయి.

నల్లూరి రాజయ్య చౌదరిగారు

తెనాలి, ఫిబ్రవరి 2:—

తెనాలి తాలూకా పూచిపూడి వాస్తవ్యులు శ్రీ నల్లూరి రాజయ్యచౌదరిగారు ఒక నెల రోజులు పెరోలుపై విడుదల గాబడి నిన్నటిరోజున తెనాలికి వచ్చిరి.

చేబ్రోలులో అరెస్టుచేయబడిన స్త్రీలు జామీనుపై విడుదలగాబడిరి

తెనాలి తాలూకా చేబ్రోలు గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో తెనాలి తాలూకా పోలీసువారిచే అరెస్టు చేయబడిన స్త్రీలు నిన్నటిరోజున జామీనుపై విడుదలగాబడిరి:

శ్రీ బొమ్మా శేషారెడ్డిగారి పెరోలు సమాప్తి

నెల్లూరు, ఫిబ్రవరి 1:—

నెల్లూరుజిల్లా కాంగ్రెసునాయకులును, ఆం. రా. కాం. కార్య సంఘసభ్యులునగు శ్రీ బొమ్మాశేషారెడ్డిగారి పెరోలు నేటితో సమాప్తి అగుటవల్ల ఇవాళ రాత్రి బయలుదేరి తంజావూరు జెయిలుకు వెళ్లుచున్నారు.

మదరాసు రేడియో

5-2-1944 శనివారం

(వి. యు. యం. 211 మీటర్లు.) ఉద. 8-30; మ. 2-10 టి. ఆర్. వి. సంగీతములు (క్లాసికల్ నోట్) 2-30 వి. యస్. విజయరావు. 3-0 కీర్తనలు. సా. 5-30 యస్. వి. యస్. నారాయణన్. 7-0 వి. యస్. విజయరావు. 7-45 అప్పటి ప్రకటించే కార్యక్రమం. రా. 10-0 యస్. వి. యస్. నారాయణన్.

మదరాసు 2. ఉ. 7-40; మధ్యా. 2-5 తెలుగులో ప్రసారం. సా. 6-40 సంధ్యా గీతికలు. 7-0 శీఘ్ర ప్రచార పరిశీలన (తెలుగు) 7-10 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

మదరాసు ధరలు

మదరాసు, ఫిబ్రవరి 3:—

వేరుసెనగ: (531 పౌ॥ దా॥ 1 కి ఎక్సు కోస్తా గిద్దలూరు) గ్రోత్తలకం మెడిరకపప్పు ఉ. స్టాంపులేకు టిటో ఆపిసురకం 68-2-0 నుండి 71-10 0 చేదుసెనగ నూనె (ఇంగ్లీషు కాండి 500 పౌండుగలది) 1 కి రెక్కురకం స్టాంపులేకు ఎక్సుపెల్లర్ సేల్స్‌టాక్సుతోసహా 169-0-0 170-0-0 కొంతాయనూనె 38 పౌనుగం డబ్బా 1 కి 19-5-9; కొబ్బరికాయలు (పిలోను రకం) 1100 కి 130-0-0. 150-0-0: కొండ రకం కొడాపేరి 95-0-0. 105-0-0: ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు పవర్ ఇంగ్లీషు కాండి 500 పౌండుగలది 1 వ రకం 210-0-0.

పత్తెర: కాస్పుపత్తి 48-8-9. 49-8-3.

బంగారు, వెండి: సవరను 1-కి (దోకు రకం) రు. 49-4-0: సవరను 1 కి (చిల్లరరకం) 49-5-0: పెద్దా బంగారు తులం 71-5-0: గోడ్డు దూసాతు॥ 1 కి 70-14-0: నీరువెండి తులము 100 కి (తెరి) 124-8-0: తులంవెండి 1 కి 1-4-0.

ధాన్యపు ధరలు: పంటాలు సెనగలు 215 32-14-3: పంటాలు సెనగపప్పు 215 37-4-3: కందులు 205 పౌ॥ 32-0-9: ఉద్దులు 225 పౌ॥ 32-8-3.

న్యూయార్కు స్టాక్ మార్కెటు

న్యూయార్కు, ఫిబ్రవరి 2:—

న్యూయార్కు స్టాక్: మార్చి 20.38/20.38: మే 20.04/20.05: జూలై 19.66/19.66: అక్టోబరు 19.19/19.19: డిసెంబరు 19.02 19.02: విక్టరీబాండు 21.13: మార్చి (గరిష్ఠధర) 20.41 (మధ్యాహ్నం 1 గం. 31 నిముషం) కనిష్ఠధర 20.24 (ఉదయం 10 గం॥ 14 నిముషం)

మార్చి వాయిదా ధరలు

నేటి ప్రారంభం వెల	20.29
గతదినం ,,	20.26
నేటి ముగింపు వెల	20.38
గతదినం ,,	20.27

మీ గుండెలోగల పైత్యమును ప్రకోపించుము

రసభస్మమును వాడ నవసరము లేదు. మీ పడక నుండి బలముతోను ఉత్సాహముతోను దుముకగలరు

ప్రతిదినము మీ రిదుటలో నుండి రెండు పింటుల పైత్యరసము ప్రేగులలోనికి ప్రవహించుచుండవలెను. ఈ పైత్యరసము ధారాళముగా ప్రవహించనియెడల, మీకు దిన్న ఆహారము జీర్ణము కాదు. అది ప్రేగులోనే మిగిలిపోవును. అందువల్ల విరేచన బద్ధక మేర్పడును. దేహమంతయు విషమయమై నీరసము నిస్సత్తువ యేర్పడి ప్రపంచము దుర్భరముగా దోచును.

భేదిమందులు తాత్కాలిక సుఖమునే కలిగించును. ప్రేగులు రబిలినంత మాత్రమున అస్వస్థత తొలగిపోదు. ఈ రెండు పింటుల పైత్యరసము లివరో నుండి ప్రేగులలోనికి ధారాళముగా ప్రవహించుటకు కార్డర్సు మాత్రలు ఉపకరించును. అందువల్ల మీకు మంచి చురుకుదనము కలుగును. ఇవి నిరపాయకరమైనవి. నెమ్మదిగా పనిచేయును. అయినను పైత్యరసప్రసారమునకు అద్భుతముగా పనిచేయును. యెరుపు ప్యాకెటి మీద కార్డర్సు లిటిల్ లివర్ పిల్సు (Carter's Little Liver Pills) అను పేరు గమనించి కొనుడు. ఇతర నుండులను వాడవద్దు.

CARTER 37

కుష్ఠు, బొల్లి వగైరా

మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో. (రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

JUPITER GENERAL INSURANCE CO., LTD.

167, BROADWAY, MADRAS.

Applications are invited from gentlemen of influence and experience for appointment as Organisers and Chief Agents for our Life Department for the District of Vizag, Kristna, Guntur, East and West Godavary Districts on very liberal and attractive terms. Please apply before 15—2—44 giving full particulars regarding age, educational qualifications and previous experience. Opportunity to work for General Insurance side by side in unrepresented areas will be an attraction.



కోహినూరు వజ్రానికి సాటి లేనట్టుగానే కోహినూరు గాలిపటం, ఫిషింగు ట్వయినులు, కుట్టు దారములు గూడ శ్రేష్ఠతలో సాటిలేనివని మీరు గ్రహించగల్గుదురు.

వివరములకు:
నహాల్‌చంద్ లాలూచంద్,
బారియా బిల్డింగు, పైధోని, బొంబాయి.
సాదర్ బజారు, ఢిల్లీ.

KM 25



మూడు నక్షత్రాల

శుద్ధమైనవనస్పతి నెయ్యిలో ఆరోగ్యానికవసరమైన ఎ. బి. సి. డి. విటమినులు కలవు. రుచిగానుండును. క్రొవ్వులేదు. ఏజన్సీ పరకులకు వ్రాసికొనుడు:—

(T. BROS.) Agency Depot,
Box No. 5515 BOMBAY.

యెరువు వర్తకుల 1943 లైసెన్సింగు ఆర్డరు

పై ఆర్డరులో నిర్ణయించిన II ఫారము (లైసెన్సు ఫారము) కు వేరా అనుపరించి, లైసెన్సుదారులు, క్రింపటికెలలోని స్టాకులు, చేరినవి, డెలివరీ చేసినవి, నిలవ మొదలైన వివరములు III ఫారములో తెలుపుచు ఒక రిటరన్ లైసెన్సింగ్ ఉద్యోగికి, పంపుకొనవలసియున్నది. III ఫారముయొక్క నకలు దిగువ చూపబడినది.

III ఫారము

(II ఫారములోని 5 వ వేరా చూడుడు)

.....నెలకు యెరువుయొక్క స్టాకులు, చేరినవి, డెలివరీ చేసినవి వగైరా వివరాల రిటరన్

పేరు.....

అడ్రసు.....

నూనె మిల్లుదారులు:-

లైసెన్సు నెం.

మొత్తము.

(నూనె చెక్కయొక్క ప్రతిరకము వేర్వేరుగా తెలుపవలెను)

1. లోగడ రిటరన్ ప్రకారము నూనెచెక్క స్టాకు	...
2. యీనెలలో తయారయిన లేదా చేరిన నూనెచెక్క మొత్తము	...
3. యీనెలలో అమ్మిన మొత్తము	...
4. నూనెచెక్కయొక్క ప్రతిరకమునకు వారపు నగటు ధరలు	...
5. నెల ఆఖరు లేదీకి నూనెచెక్క స్టాకు నిలవ	...

ఇతర డీలర్లు:—

(యెరువుయొక్క ప్రతిరకము వేర్వేరుగా చూపవలెను)

1. లోగడ రిటరన్ ప్రకారము యెరువు స్టాకు	...
2. యీనెలలో కొన్న యెరువు మొత్తము	...
3. యీనెలలో అమ్మిన యెరువు మొత్తము	...
4. నెల ఆఖరున యెరువు మొత్తము	...
5. ఒక్కొక్క మాన్యుఫాక్చరింగు వారపు నగటు ధరలు	...

పి. హెచ్. రామరెడ్డి,
అగ్రికల్చర్ డైరెక్టరు.

బవిహస్టు—'కుమార్' (రిజిస్టర్డు) పాటి లేకుండా, యథాప్రకారం ఋతుస్రావమునుచేయుచు, సంతానవతియగుటకు పనిచేస్తుంది. రూ. 3/-, పోస్టేజి 12 అ. వేరు. మొంట్యాగ్రుయలు ప్రత్యేకము రూ. 5/- పి. పి. అ. 12 వేరు.
Mrs. P. DEVEE, F. D. S., (M. A.)
Tollygunge, Calcutta.
ఫ్రాంకిస్టులు:—మెడికల్ స్టోర్సు, సంబూరు.

"లివరెక్స్"
పిల్లలు కడుపులో పిలవాడక

Edited. Printed & Published by S. Sambhu Prasad at the Andhra-Patrika Press, No 7 Thambu Chetty Street, G.T. Madras.